వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 134 విశాఖపట్నం, 05 మార్చి 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి.. ఉపాధి కల్పనకు పెద్దపీట: అమర్ నాథ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయటం.. యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించటమే ప్రధాన లక్ష్యంగా ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు - 2023ను నిర్వహించామని, రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడిదారులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను, ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ విశాఖ వేదికగా రెండు రోజుల పాటు సాగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతం అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. సదస్సు ముగింపు సందర్భంగా శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమం నిర్వహణకు సంబంధించి తీసుకొన్న నిర్ణయాలు, అనేక సంస్థలు, అధికారులు చేసిన కృషి గురించి వివరించారు. సుహృద్భావ వాతావరణంలో కార్యక్రమం సాగిందని దీనికి పారిశ్రామిక వేత్తల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిందని గుర్తు చేశారు.

**సదస్సు ద్వారా ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించాం**

మంత్రి మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ - 2023 పేరుతో రెండు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించామని పేర్కొన్నారు. దీని ఫలితంగా సుమారు 352 ఎం.ఒ.యులు జరిగాయని, సుమారు 13 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు. సదస్సులో జరిగిన ప్రతి ఒప్పందాన్ని ఆచరణాత్మకంగా అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తామని, వాటి ద్వారా అందే ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పుష్కలంగా ఉన్న సహజ వనరులను సమృద్ధిగా వినియోగించి ఆర్థిక పరిపుష్టిని సాధిస్తామని, పారిశ్రామిక వేత్తలకు పూర్తి స్థాయిలో సహకారం అందించటం ద్వారా సంపదను సృష్టిస్తామని పేర్కొన్నారు. తద్వారా భవిష్యత్తులో ఆరు లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని మంత్రి అమర్ నాథ్ ఉద్ఘాటించారు. ప్రధానంగా 14 రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానించామని, దీనికి అన్ని దేశాల నుంచి ఆశించిన మేర స్పందన వచ్చిందని పేర్కొన్నారు. ఈయూ కూటమి దేశాల నుంచి అధిక సంఖ్యలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చారని గుర్తు చేశారు. యూఏఈ, నెదర్లాండ్స్, వియత్నాం, ఆస్ట్రేలియా దేశాల నుంచి మొత్తం 40 దేశాలకు చెందిన 595 మంది ప్రతినిధులు పరోక్షంగా పాల్గొన్నారని చెప్పారు.

**కేంద్ర ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు సంతృప్తి**

సదస్సు నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని, తీవ్ర కృషి చేశామని దీనికి తగిన ఫలితం దక్కిందని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర ప్రతినిధులు, పలు దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, దేశంలోని పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్రం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశంసించారని గుర్తు చేశారు. రాష్ట్రం అందిస్తున్న సహాయ, సహకారాలపై పారిశ్రామికవేత్తలు చాలా సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న పారిశ్రామిక దిగ్గజాలు ముఖ్యమంత్రి చొరవను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని గుర్తు చేసుకున్నారని మంత్రి ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా తన పని తను చేసుకుపోయే మనిషి ఆంధ్రప్రదేశ్

(మిగతా 2లో)

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్.. 13 లక్షల కోట్ల పెట్టుబడులతో రికార్డ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో పెట్టుబడుల వర్షం. గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ విజయానికి కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలని పేర్కొన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సదస్సులో భాగంగా.. రెండో రోజైన శనివారం విశాఖ ఏయూ గ్రౌండ్స్‌లో పలు నూతన పారిశ్రామిక యూనిట్లను ప్రారంభించి అనంతరం ఆయన ప్రసంగించారు.

"గత మూడున్నరేళ్లలో ఆర్థికంగా రాష్ట్రం ముందడుగు వేస్తోంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. కోవిడ్ కష్టాలను కూడా అధిగమించాం. కరోనా సమయంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అండగా నిలిచాయి. ఇప్పుడు కీలక సమయంలో జీఐఎస్ నిర్వహించాం. పారదర్శక పాలనతో విజయాలు సాధిస్తున్నాం. జీఐఎస్ ద్వారా రాష్ట్రానికి మొత్తం రూ. 13 లక్షల 5 వేల 663 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. దాదాపు 6 లక్షల 3 వేల 223 మందికి ఉపాధి అవకాశాలు దక్కినట్లయ్యింది. మొత్తం పెట్టుబడుల్లో 8 లక్షల 84 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు కేవలం ఎనర్జీ రంగంలో వచ్చాయి. గ్రీన్ ఎనర్జీతో భారత దేశ లక్ష్యాలను చేరుకోవడంలో ఈ ప్రయాణం కీలకం. పర్యాటక రంగంలో 22 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు ఏపీకి వచ్చాయి", అని ముఖ్యమంత్రి జగన అన్నారు.

రెండో రోజు రూ. 1.17 లక్షల కోట్ల విలువైన 260 ఎంఓయూలపై సంతకాలు అయినట్టు ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. వ్యవసాయ శాఖలో రూ. 1160 కోట్ల విలువైన 15 అవగాహన ఒప్పందాలను జరిగాయి. రాష్ట్రంలో 3750 మందికి ఉపాధి కల్పించే రూ. 1020 కోట్ల విలువైన 8 అవగాహన ఒప్పందాలపై పశుసంవర్ధక శాఖ సంతకాలు చేసింది. రాష్ట్రంలో అత్యధికంగా 30,000 మందికి పైగా ఉపాధిని కల్పించే రూ. 22,096 కోట్ల విలువైన 117 అవగాహన ఒప్పందాలు నేడు పర్యాటక రంగంలో సంతకాలు చేయబడ్డాయి. ఇంధన శాఖ రూ. 8,84,823 కోట్ల విలువైన 40 అవగాహన ఒప్పందాలను చూసింది, దీని ద్వారా రాష్ట్ర ప్రజలకు దాదాపు 2 లక్షల ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

పెట్టుబడులను ఆకర్షించిన రంగాలలో ఇంధన శాఖ,



పరిశ్రమలు & వాణిజ్య శాఖ, ఐటి & ఐటిఈఎస్ శాఖ, పర్యాటక శాఖ, వ్యవసాయం & పశుసంవర్ధక శాఖ ఉన్నాయి. ప్రధాన పెట్టుబడిదారులలో, రిలయన్స్ రూ. 5 లక్షల కోట్ల పెట్టుబడితో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది, దీని ద్వారా 1,00,000 మందికి ఉపాధి లభిస్తుంది. 1500 మందికి ఉపాధి కల్పించే రూ. 14.3 కోట్ల పెట్టుబడితో హెచ్‌పీసీఎల్ ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ రూ. 22 కోట్ల పెట్టుబడితో 5,000 మందికి ఉపాధి కల్పించే 2 అవగాహన ఒప్పందాల పై సంతకం చేసింది. ఫిప్‌కర్ రూ.20 కోట్ల పెట్టుబడితో 300 మందికి ఉపాధి కల్పించే 2 అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది.

మొదటి రోజున, ఏపీ ప్రభుత్వం రూ. 11,87,756 లక్షల కోట్ల విలువైన 92 అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. ఇంధన శాఖ ? 8.25 లక్షల కోట్ల పెట్టుబడితో 35 పెట్టుబడి ప్రతిపాదనలను ఆకర్షించి, 1.33 లక్షల మందికి ఉపాధిని కల్పించనుంది. రూ. 3.20 లక్షల కోట్ల పెట్టుబడితో దాదాపు 41 ప్రతిపాదనలను ఆకర్షించిన పరిశ్రమలు & వాణిజ్యం, 1.79 లక్షల మందికి ఉపాధిని సృష్టిస్తుంది. ఐటి & ఐటిఈఎస్ శాఖ రూ. 32,944 కోట్ల పెట్టుబడితో 6 ప్రతిపాదనలను వచ్చాయి, ఇది 64,815 మందికి ఉపాధిని కల్పిస్తుంది. రాష్ట్రంలోని 13,400 మందికి ఉపాధి కల్పించే రూ. 8,718 కోట్ల పెట్టుబడితో పర్యాటక శాఖ 10 ప్రతిపాదనలను పొందింది.

ప్రధాన పెట్టుబడిదారులలో,

(మిగతా 2లో)

## పారిశ్రామిక ప్రదర్శన సందర్శించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ రెండో రోజైన శనివారం రాష్ట్ర ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ఏ.పి. పెవిలియన్ పారిశ్రామిక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు. ఏ.పి. నైపుణ్యాభివృద్ధి సంస్థ స్టాల్ ను సందర్శించి సంస్థ కార్యక్రమాలను తెలుసుకున్నారు. సాంస్కృతిక స్టాల్ లో రాష్ట్రంలోని హస్త కళాకృతులు, వాటి మార్కెటింగ్ కోసం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా స్టాల్ లు ఏర్పాటు చేసిన పారిశ్రామిక సంస్థలు, ప్రభుత్వ శాఖల అధికారులను మంత్రి అభినందించారు.

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ స్టాల్ లో ప్రదర్శించిన పలు యుద్ధ హెలికాప్టర్లను పరిశీలించారు. సంస్థ కార్యక్రమాలు, సైనిక దళాల అవసరాల కోసం తమ సంస్థ చేస్తున్న యుద్ధ హెలికాప్టర్ లు తదితర అంశాలను సంస్థ జనరల్ మేనేజర్ అరుణ్ జే సర్కటే మంత్రికి వివరించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు ప్రాంతంలో హెచ్.ఏ.ఎల్. ద్వారా ఏదైనా యూనిట్ ఏర్పాటు చేసే అవకాశం

(మిగతా 2లో)

## విశాఖ రాక్‌డేల్ హొటల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా మీట్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత్ దర్శన్ పథకంలో భాగంగా అరకు, లంబసింగిలకు 75 కోట్ల మంజూరు. అన్నవరం, శ్రీశైలం, అమరావతి ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాము. హైదరాబాద్‌లో కూడా అల్లూరి 125 వ జయంత్యుత్సవాలు ఘనంగా చేస్తాము. రాజమండ్రిలో సంగీత నాటక అకాడమీ ఏర్పాటు. విశాఖలాటి ఒక నగరంలో ప్రజల తలలో నాలుకలా ఉండే వ్యక్తిని ఎన్నుకోవాలి గత ఆరేళ్లలో మాధవ్ ఉత్తరాంధ్రకే పరిమితంకాలేదు. ఏపీ సమస్యలన్నిటి మీదా గళమెత్తారు ఆయన సమర్థుడు అర్హుడు ఈనెల 13న మరోసారి ఎన్నికలు జరుగు తున్నాయి అందరూ ఆశీస్సులు మద్దతు ఇచ్చి గెలిపించాలి బాల్యం నుంచీ జన జీవితంలో ఉన్న వ్యక్తి మాధవ్. ఆయన తండ్రి చలపతి రావు దేశభక్తికి నిజాయతీకి, సేవా అంకిత భావాలకీ ప్రతీక మాధవ్ కూడా వారి అడుగుజాడల్లో నడుస్తున్నారు ఇక్కడ ఏ సమస్య వచ్చినా మాధవ్ ముందుకు వచ్చి పరిష్కారానికి కృషి చేస్తారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో పరిచయాలు పలుకుబడి ఉన్నవారు ఏపీలో కుటుంబ రాజకీయాలు ప్రజలకు నష్టం చేస్తున్నాయి రాజకీయాల్లో నాయకులు అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా సాగాలి కానీ కక్ష సాధింపులు ప్రతీకారాలతో పొద్దు పుచ్చరాదు ఈ ప్రాంతంలో రేపు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటాం కేంద్రం ఇచ్చే

(మిగతా 2లో)




## (మొదటి పేజీ తరువాయిలు)

### ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి.. ఉపాధి కల్పనకు పెద్దపీట: అమర్ నాథ్

ముఖ్యమంత్రి అని పేర్కొన్నారు. ప్రచారాలకు ప్రాధాన్యత లేకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజల ఆశీస్సులు, పారిశ్రామికవేత్తల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తామని, వీలైనంత త్వరగా నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకొస్తామని పేర్కొన్నారు.

విలేకరుల సమావేశంలో మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ డా. జి. సృజన, సమాచార శాఖ కమిషనర్ టి. విజయ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్.. 13 లక్షల కోట్ల పెట్టుబడులతో రికార్డ్

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ రూ. 2,35,000 కోట్ల పెట్టుబడితో 77,000 మందికి ఉపాధి కల్పించే 3 అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ 9,500 మందికి ఉపాధి కల్పించే రూ. 50,632 కోట్ల పెట్టుబడితో 6 అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. అయితే ఎబిసి లిమిటెడ్ రూ. 1.20 లక్షల కోట్ల పెట్టుబడితో 1 అవగాహన ఒప్పందంపై సంతకం చేసి ఆంధ్రప్రదేశ్‌లోని 7000 మందికి ఉపాధిని కల్పించనుంది. అరబిందో గ్రూప్ రూ. 10,365 కోట్ల పెట్టుబడితో 5 అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది, దీని ద్వారా 5,250 మందికి ఉపాధి లభిస్తుంది. అదానీ గ్రీన్ ఎనర్జీ రూ. 21,820 కోట్ల పెట్టుబడితో 14,000 మందికి ఉపాధి కల్పించే 2 అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. ఆదిత్య బిర్లా గ్రూప్ రూ. 9,300 కోట్ల పెట్టుబడితో 2, 850 మందికి ఉపాధి కల్పించే 2 అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. జిందాల్ స్టీల్ రూ. 7,500 కోట్ల పెట్టుబడితో 2,500 మందికి ఉపాధి కల్పించే 1 అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది.

### పారిశ్రామిక ప్రదర్శన సందర్శించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్

పరిశీలించాలని మంత్రి జి.ఎం.ను కోరారు. కర్నూలు జిల్లాలో హెచ్.ఏ.ఎల్. ద్వారా టెస్ట్ రేంజ్ ఏర్పాటు కానుందని జి.ఎం. చెప్పారు. ఈ సంధర్భంగా మంత్రికి హెచ్.ఏ.ఎల్. సంస్థ తరపున జ్ఞాపికను బహూకరించారు.

శ్రీ సిటీ స్టాల్ లో అక్కడ తయారవుతున్న పారిశ్రామిక ఉత్పత్తులపై శ్రీ సిటీ ఎం.డి. రవి సన్నారెడ్డి ఆర్థిక మంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ శ్రీ సిటీ లో ప్రారంభించిన పరిశ్రమల గురించి మంత్రి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ టి. విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ రాక్‌డేల్ హోటల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా మీట్

ప్రాజెక్టులు సంస్థలూ ఉత్తరాంధ్రకు వచ్చేలా మాధవ్ సమన్వయం చేస్తారు సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ నినా దానికి కేంద్రం కట్టుబడి ఉంది పర్యాటక శాఖ నుంచి ఈ ప్రాంతానికి భారీ పథకాలు ఇస్తాం ఎంఎల్‌సి మాధవ్: రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న నాకు వివిధ వర్గాలు మద్దతు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు ఉత్తరాంధ్రకు కేంద్రం ఎన్నో ప్రాజెక్టులు వచ్చాయి అన్ని రంగాలలో అభివృద్ధి సాగుతోంది అనేక విద్యా సంస్థలు ప్రారంభమయ్యాయి వాటికి భవనాల నిర్మాణం సాగుతోంది విప్లవ వీరుడు అల్లూరి పేరిట జిల్లా పెట్టుకున్నాం భీమవరంలో విగ్రహా విష్కరణకు ప్రధాని మోదీ వచ్చారు కేంద్రం సమన్వయంతో మరింత అభివృద్ధి సాధించటానికి మరోసారి ఎన్నుకోవాలని కోరుతున్నాను.

సత్యకుమార్ బిజెపి జాతీయ కార్యదర్శి మోదీజీ పాలనలో దేశం అభివృద్ధి పథాన దూసుకు పోతోంది మౌలిక వసతుల కల్పన నుంచి సుస్థిరాభివృద్ధికి అవసరమైన రెన్యూవబుల్ ఎనర్జీ వరకూ అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఉత్తరాంధ్ర వెనక బాటు తనాన్ని దృష్టిలో ఉంచుకుని ఇక్కడ మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నారు గత ఆరేళ్లలో మాధవ్ కేంద్ర సమన్వయంతో సేవలు అందించారు ఆయన్ను మళ్లీ ఎన్ను కుని ఈ అభివృద్ధి నిరాటంకంగా కొనసాగేలా చూడాలి విశాఖ పెట్టు బడుల సదస్సు విజయవంతం కావటం సంతోషదాయకం కేంద్రం తీసుకుంటున్న విధాన నిర్ణయాలు పారిశ్రామిక వేత్తలకు ఉత్తేజాన్ని స్తున్నాయిని అన్నారు.



విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ గ్రౌండ్లో జరగతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ -2023 రెండవరోజు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్యులు,పార్లమెంట్ సభ్యులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు,ప్రముఖ పారిశ్రామిక వేత్తలు,అధికారులు,ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు. **విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)**

# ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 15వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని జిల్లా కల్లెకర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. పరీక్షల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఛాంబర్లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 34 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు మొదటి స%శ%వంత్సరం వారు 13,281 (10732 రెగ్యులర్ ం 2549 వొకేషనల్) ద్వితీయ స%శ%వంత్సరం వారు 16236 (13974 రెగ్యులర్ ం 2262 వొకేషనల్) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని చెప్పారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం గం.9.00 నుండి మధ్యాహ్నం గం.12.00 లో వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాలను రెవిన్యూ, పోలీస్, లెక్చరర్ లతో ఏర్పాటుచేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్ లు నాలుగు బృందాలుగా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. 5 సిట్టింగ్ స్క్వాడ్ లు కూడా తనిఖీలో పాల్గొంటాయి అన్నారు. ప్రతి కేంద్రంవద్ద 144 సెక్షన్ అమలు జరిగేలా చూడాలన్నారు. 4 ఫ్లైయింగ్ స్క్వాడ్లను రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో వేస్తున్నట్లు తెలిపారు.అన్ని పరీక్ష కేంద్రలలో సీసీటీవీ లు అమర్చాలని, మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పటిష్టంగా చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద తాగు నీటి సరఫరా ఉండాలని, వైద్య శాఖ వారు ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ వారు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఆర్.టి.సి వారు పరీక్షా సమయాలలో అభ్యర్థు లకు ఇబ్బందులు కలగకుండా ప్రతి గ్రామం నుండి ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. రోలుగుంట, వేములపూడి, కోటవురట్ల, కేడీ పేట, నక్కపల్లి, కే. కోటపాడు మండలాల్లో పరీక్ష కేంద్రాలకు అందుబాటులో ప్రత్యేకంగా బస్సులు వేయాలని సూచించారు. బస్సులు లేక స్టూడెంట్స్ ఇబ్బందులూ పడకూడదని ఆదేశించారు.

ఈ సమావేశం లో జిల్లా, రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఉమా రాణి, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సుజాత, డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ బి.రాధ,జోనల్ కమిషనర్, విద్యుత్ శాఖ ఎస్.ఈ., డిప్యూటీ డి.ఈ.ఓ లు ఆర్.టి.సి డీఎం తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో వాలంటీర్లకు మళ్లీ ఈసీ ఝలక్ ?



ఏపీలో వైసీపీ సర్కార్ నియమించిన వాలంటీర్లు ఎన్నికల్లో ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి హెచ్చరికలు జారీ చేసింది.

ఏపీలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా వాలంటీర్ల పాత్రపై విమర్శలూ పెరుగుతున్నాయి. దీనికి కారణం వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన వాలంటీర్లను ఏడాది పొడవునా చెప్పుచేతల్లో ఉంచుకుంటున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులే. ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా వ్యవహరించకపోతే వారిని తొలగిస్తుండటంతో వాలంటీర్లు కూడా ఇప్పుడు పార్టీ కార్యకర్తల్లా మారిపోతున్నారు.

తాజాగా ఏపీలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు మరోసారి వాలంటీర్ల పనితీరుపై విమర్శలకు వేదికవుతున్నాయి.

ఏపీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన దాదాపు మూడు లక్షల మంది గ్రామ,వార్డు వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని గతంలో రాష్ట్ర ఎన్నికల సంఘం, ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం కూడా పదే పదే ఆదేశాలు జారీ చేస్తూనే ఉన్నాయి.

అయితే క్షేత్రస్థాయిలో వాటిని అమలు చేయాల్సిన కలెక్టర్లు, డీపీవోలు, ఇతర అధికారులు మాత్రం వాలంటీర్లను కట్టడి చేసేందుకు భయపడుతున్నారు.

దీంతో వాలంటీర్లపై మళ్లీ మళ్లీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. తగిన ఆధారాలతో విపక్షాలు చేస్తున్న ఫిర్యాదులకు కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి స్పందించింది.

# మన సంస్కృతిని అద్దం పట్టేలా నగరాన్ని తీర్చిదిద్దండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర సుందరీకరణ పనులలో భాగంగా నగర సంస్కృతిని అద్దం పట్టేలా పెయింటింగ్లుతో తీర్చిదిద్దాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తెలుగుతల్లి ఫ్లై-ఒవర్ నుండి రైల్వే స్టేషన్ రోడ్డు, సిరిపురం జంక్షన్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో జి-20 సదస్సుకు దేశ విదేశాల నుండి అతిథులు దాదాపు 200 మంది విచ్చేయుచున్న సందర్భంగా విశాఖ నగర కీర్తి, సంస్కృతిని అద్దం పట్టేలా తీర్చిదిద్దాలని, సుందరీకరణ పనులలో రాజీ లేకుండా నాణ్యతతో పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. మంచి ఆకృతులలో విశాఖ నగర అందాలుతో పాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను తెలిపే విధంగా వాల్ పెయింటింగ్లు వేయించాలని ఎపి కల్చరల్ డిపార్ట్మెంట్, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరానికి వచ్చే అతిధుల కళ్ళకు అద్దం పట్టేలా పెయింటింగ్లు, విద్యుత్ దీపాలు, రోడ్లు, ఫుట్ పాత్ లు, పారిశుధ్య పనులు చేపట్టాలని, నగర కీర్తిని, సుందరీకరణను విదేశీయులు మెచ్చుకొనే విధంగా వుండాలన్నారు.

ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ కల్చరల్ డైరెక్టర్ ఆర్ మల్లిఖార్జున, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

# పరారిలో ఉన్న గంజాయి ముద్దాయిల అరెస్టు చేసిన రూరల్ పోలీసులు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మార్చి 1 న కన్నూరుపాలెం జంక్షన్ వద్ద దొరికిన గంజాయి కేసులో పరారీ లో ఉన్న ముద్దాయిలైన అయిన .మాకిరెడ్డి రాజశేఖర్, (31) సంవత్సరాలు, గబ్బాడ గ్రామం, నర్సీపట్నం మండలం జన శ్రీను లేటు బాబూరావు,( 45సం)., కాపు కులం, ఆటో డ్రైవరు మరియు ఓనర్, మోకాసా కొత్తపట్నం గ్రామం, రోలు గుంట మండలం అను ఇద్దరు వెళ్తుం డగా అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ కి వచ్చిన సమాచారం మేరకు శనివారం ఉదయం 09.00 గంటల సమయములో పై ఇద్దరిను తాళ్లపాలెం జంక్షన్ వద్ద తన సిబ్బంది సహాయంతో పట్టుకుని అరెస్టు చేసి వారి వద్ద నుండి టీవీఎస్ జూపిటర్ స్కూటి AP39 QK 1660 ను సీజ్ చేసి పై ముద్దాయిలను సిఐ ఎ.రవి కుమార్, అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం 12th మెట్రో పొలిటన్ మెజిస్ట్రేట్ కోర్ట్, అనకాపల్లి కు పంపించారు.

# ఉపాధ్యాయలను మద్యం దుకాణాలు దగ్గర పెట్టిన వైకాపా ప్రభుత్వానికీ బుద్ధిచెప్పాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉన్నత విద్యావంతుడైన వేపాడ చిరంజీవి రావు మాస్టారునీ గెలిపించండి ఎమ్మెల్యే పీలా గోవింద కశింకోట మండలం,నర్సింగబిల్లీ , తాళ్ళపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జే. తుని సచివాలయంలోఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆద్వర్యంలో నిర్వహించిన ఎన్నికలప్రచారంలో పరిశీలికులు దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీడీపీఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు మాస్టారు ని మొదటి ప్రాధాన్యత ఓటునువేసి గెలిపించాలని కోరారు.ఉన్నత విద్యావంతులను చట్టసభల లోకి పంపితేనే ఉపాధ్యాయ ఉద్యోగ నిరుద్యోగ యువత సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఉపాధ్యాయలను మద్యం దుకాణాలు దగ్గర పెట్టిన వైకాపా ప్రభుత్వానికీ బుద్ధిచెప్పాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి పై అవగాహన

**విజయనగరం:** కెల్లా లో క్యాన్సర్ వ్యాధి పై అవగాహనలి, వ్యాధి నిర్ధారణ మరియు సకాలములో వైద్య సదుపాయం కల్పించు విషయమై జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఎ సూర్యకుమారి వారి సూచనలు అనుసరించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతి శనివారం ఒక గ్రామములో అవగాహన కల్పించబడుచున్నది. ఇందులో బాగంగా ఈ దినము కెల్లా, గుర్ల లో మండలములో అవగాహన కార్యక్రమము నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో రెడ్ క్రాస్ కార్యదర్శి కె. సత్యం , వైద్య బృందం డా. లెనిన్ గారు పాల్గొని గ్రామస్థులకు క్యాన్సర్ సంబంధిత పూర్తి సూచనలను , సలహాలను అందించినారు. గ్రామ సెక్రెటరీ జగన్నాధం anm సరస్వతి, MLHP రేవతి రెడ్ క్రాస్ ఫీల్డ్ సిబ్బంది , రమణ పాల్గొన్నారు.

**పంచాంగం**

ఆదివారం 05 -03-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

**తిథి : శు. త్రయోదశి ప. 02.02**
**నక్షత్రం : ఆశ్లేష రా. 09.01**
**వర్జ్యం : ఉ. 09.09 ల 10.53**




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# ఉగాది నాటికి గృహాలు సిద్ధం చేయాలి

**అనకాపల్లి/అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో చేపట్టిన పేదలందరికీ ఇల్లు పథకంలో జగనన్న కాలనీల లో ఉగాది నాటికి లక్ష్యంగా నిర్ణయించిన గృహాల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టం శెట్టి ఆదేశించారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా ఆయన అచ్యుతాపురం మండలం కొల్లివానిపాలెం లో పర్యటించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం మన జిల్లా గృహ నిర్మాణంలో ముందు వరసలో ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖ కృషి చేస్తూ రాష్ట్రాన్ని ఎల్లప్పుడూ ప్రథమ స్థాయిలో (టాప్ పొజిషన్) లో ఉంచాలని చెప్పారు. గృహ నిర్మాణానికి ఎటువంటి చిక్కులు ఏర్పడకుండా నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు. అవసరమైన మౌలిక వసతులు వేగంగా పూర్తి చేయాలని, ఉత్సాహవంతులైన లబ్ధిదారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి గృహాలు పూర్తి చేయాలన్నారు.అచ్యుతాపురం మండలంలో ఏపీ ఎంఐపి వారు చేస్తున్న మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద సాగవుతున్న భూములను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మ బిందు సేద్యాలను గూర్చి రైతులకు సంపూర్ణమైన అవగాహన కలిగించి పంటలకు ఏ విధంగా ఉపయోగ పడుతుందో వివరించాలన్నారు. దాని వలన కలిగే లాభాలను గూర్చి తెలియజేయాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి, అచ్యుతాపురం తాసిల్దార్ ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 50,000 విలువైన సరుకు జప్తు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణాబీ రైస్ మిల్లులు, పెట్రోలు బంకులు తదితరాలు నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి శనివారం నిత్యవసరాల చట్టం-1955, సెక్షన్ 6ఏ కింద నమోదైన మూడు కేసులను విచారించి, సీజ్ చేసిన రూ. 50 వేలు విలువైన సరుకును ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు కాకినాడ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మొత్తం పౌర సరఫరాల ఖాతాకు జమవుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నిత్యవసరాల చట్టం-1955, సెక్షన్ 6 ఏ ప్రకారం కేసులు నమోదు చేసి, జాయింట్ కలెక్టర్ వారి కోర్టు ముందుంచుతారు. కేసుల్లో ప్రతివాదులను జాయింట్ కలెక్టర్ విచారించి.. తీసుకోవాల్సిన చర్యలకు, సీజ్ చేసిన సరుకులను ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు జారీచేస్తారు.

## వేపాడ చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** శనివారం 13వ వార్డులో విశాఖ తూర్పు శాసనసభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు గారు ఆదేశాల మేరకు లక్ష్మీపార్వతి నగర్, భగతసింగ్ నగర్ శివాజినగర్ 2 గ్రామం లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది,ప్రతి పట్టభద్రుల ఓటర్లును కలిసి మన పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ వేపాడ చిరంజీవిరావు గారికి మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడమైనది. ఈకార్యక్రమంలో 13వ వార్డ్ తెలుగుయువత అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్, తురకపూడి బాలస్వామి టీడీపీ నాయకులు,గుజ్జా శ్రీనివాసరావు,ఓశెట్టి పైడిరాజు నెల్లి అప్పారావు, పోతల కృష్ణమ్మా, నిక్కల అమ్ములమ్మ,సిరిపురపు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమం రద్దు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సోమ వారం స్పందన కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు భాగస్వామ్యమై ఉండటం వలన రద్దు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు దీనిని గమనించాలని ఆయన కోరారు.

# వి-శాఖ సమాచారమ్

ఆదివారం 05-03-2023


## ఆహార సాత్వికత

తల్లి సాత్వికురాలైనా పిల్లలు ఆవేశపరులౌతున్నారు ఎందుకు...?

ఇది మన సనాతన ధర్మం చెబుతున్నది..

మనవారు దీన్ని ఎప్పుడో మరిచారు .

వంటచేయడం వడ్డించడం ఒక వరం..

అయితే అది ఇప్పుడు ఒక కళగా మారింది..

వంట ఇల్లు ఒక దేవాలయం..

పొయ్యి వెలిగించడం అంటే అగ్ని హోత్రం వెలిగించడమే.. అది భక్తిగా.. భగవంతుని తలుస్తూ నేను చేయ బోయే పదార్థాలు

మా ఇంట్లో సభ్యులందరికీ ఆకలి తీర్చి ఆరోగ్యం చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ చేయాలి అని పెద్దలు చెబుతారు..

అందుకే మన పూర్వీకులు ఏదో ఒక పారాయణం చేస్తూ వంట చేసే వారు..

(నేను గణేశ పంచకం , హనుమాన్ చాలీసా చదువుతాను ఇవి రెండూ చదివే లోపల నా వంట అయిపోతుంది. )

వంట చేసిన వారి మనస్థితి తిన్నవారిపై కూడా ప్రభావం చూపుతుంది అంటారు..

దీనికి అమ్మ చెప్పిన ఒక కథ కూడా ఉంది..

ఒక ఊరిలో ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు..

అతను మహా నిష్టాగరిష్ఠుడు.. అతనింట్లో దేవతార్చన , అతని కుల వృత్తి తప్ప అతనికి ఏం తెలియదు..

ఒక రోజు ఆ ఊరి జమీందారు గారు

ఈ బ్రాహ్మణుడిని తమ ఇంటికి భోజనానికి పిలిచారు..

పాపం ఎప్పటి లాగే ఆయన భోజనానికి వెళ్ళారు..

ఏనాడు లేనిది ఆరోజు ఆయనకు తాను భోంచేస్తున్న అరిటాకు పక్కన పెట్టిన వెండి గ్లాసు మీదకు మనసు పోయింది..

భోంచేస్తున్నాడన్న మాటే కానీ చూపు గ్లాసు మీదే ఉంది..

చివరకు భోజనం చేయడం పూర్తి అయ్యింది..

చేయికడుక్కోవడానికి గ్లాస్ తీసుకుని వెళ్ళి చేయి కడుక్కుని ఆ గ్లాస్ ని తన చేతి సంచీలో వేసుకున్నాడు..

ఆ తరువాత జమీందారు గారు ఇచ్చిన దక్షిణ తాంబూలాదులు తీసుకుని ఇంటికి తిరిగి వచ్చాడు .

కాళ్ళు కడుక్కని లోపలికి వెళ్ళి కూచున్నాక భార్య ఇచ్చిన దాహం పుచ్చుకున్న వెంటనే అతను స్పృహ లోకి వచ్చాడు..

తాను చేసినది దొంతనం అని తనను ఎవరో ఛెళ్ళున కొట్టినట్టు అయ్యింది..

వెంటనే చేతి సంచీ భుజాన వేసుకుని భార్యతో కూడా చెప్పకుండా పరుగు పరుగున జమిందారు గారింటికి వెళ్ళాడు..

ఇప్పుడే వెళ్ళి మళ్ళీ తిరిగి వచ్చిన బ్రాహ్మణుడిని ఆశ్చర్యంగా చూస్తున్న జమీందరుని చూసి " అయ్యా మీ ఇంట్లో వండిన పదార్థాలకు కావలసిన వస్తువులను కరగాయలతో సహా ఎలా సేకరించారు. మీ వంట మనిషేమయినా మారారా? వేరే వంటవారు వచ్చారా?" అని అడిగాడు..

ఆయన భార్యను పిలిచి అడిగాడు .

"అవునండి నెలరోజులయ్యింది "అని చెప్పింది.

"ఆర్యా! ఏం జరిగింది? " అనడిగిన జమీందారుకు

"అయ్యా! ఎన్నడూ లేనిది మీ ఇంట నేను దొంగతనం చేసాను.. నాకు ఎందుకు ఆబుద్ధి పట్టిందో తెలీదు. ఇంటికి వెళ్ళి నాభార్య చేతి మంచి నీరు తాగాక నేను స్పృహలోకి వచ్చి జరిగిన తప్పు తెలుసుకుని వచ్చాను.. "

"మీ వంట మనిషి మీ ఇంట దొంగతనం చేస్తున్నదేమో గ్రహించండి.. అటువంటి మనిషి చేతి వంట తిన్న నా బుద్ధి వక్రీకరించింది." అని చెప్పడంతో వారు వంట మనిషిని పిలిచి గట్టిగా అడగడంతో ఆమె తప్పు ఒప్పుకుని వంట సరుకులను కూరగాయలను తన ఇంటికి దొంగతనంగా చేర వేస్తుండడం ఒప్పుకుంది..

వెంటనే వారు ఆమెను పని నుండి బహిష్కరించారు.

బ్రాహ్మణుడు తాను దొంగిలించిన వస్తువును వారికి తిరిగి ఇచ్చి క్షమించ మని అనడిగి తిరిగి ఇంటికి వెళ్ళాడు.

వంట చేసే వారి ప్రభావం వారి మీద ఎంత ఉంటుందో తెలుసుకోవాలి..

అతిథి దేవో భవ అన్నారు..

ఏదో అలా వంట చేసి అందమైన టేబుల్ మీద అందమైన పాత్రలలో సర్దడం కాదు . నేల మీద అరిటాకులో వడ్డించినా మంచి మనసుతో వండి వడ్డించడం అవసరం..

అలాగే చాలా మంది ఇంట్లో ఎంగిళ్ళకు ప్రాధాన్యత ఇవ్వరు. తిన్న కంచంలో మిగిలినది కూడా వంటలో కలపడం , తింటున్న కుడిచేత్తో మారు వడ్డించుకోడం..

ఒకరి పళ్ళెంలో నుండి ఒకరు తీసుకుని తినడం ఫ్రిజ్ లో బాటిల్ ని నోటికి కరిచి పెట్టుకుని తాగడం ఇలా చాలా ఉంటాయి..

నేను కళ్ళతో చూసాను..

వచ్చే వారు నిష్టాగరిష్టులైతే వారికి ఎంగిలి పెట్టిన పాపం ఊరికే పోదు..

అందుకే నియమంతో ఉండే వారు ఎవరూ వేరే వారి ఇంట్లో వేరేవారి చేతిమీద వీలైనంతవరకు తినకపోవడమే మంచింది..

నేడు రోడ్డు మీద ఎవరు వండినదో తినడం ఎక్కువయ్యింది అందుకే ఇంత గందర గోళం..

అందుకే తల్లి సాత్వికురాలైనా పిల్లలు ఆవేశ పరులవుతున్నారు.

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 రెండోరోజు సదస్సులో ముగింపు ఉపన్యాసం చేసిన సీఎం వైయస్.జగన్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గౌరవనీయులైన కేంద్ర మంత్రులు, వివిధ దేశాలకు చెందిన రాయబారులు, దౌత్యవేత్తలు, రాష్ట్ర మంత్రివర్గంలోని నా సహచరులు, వ్యాపార ప్రముఖులు మరియు పారిశ్రామిక ప్రతినిధులు, అధికారులందరికీ నమస్సులు.

జీఐఎస్ విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు

విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సును విజయవంతం చేసిన మీ అందరికీ ధన్యవాదాలు. ఈ సదస్సు ద్వారా వచ్చిన ఆత్మవిశ్వాసం నన్ను ఉప్పొంగేలా చేసింది.

రాష్ట్రంలో పెట్టుబడులు మరింత వృద్ధిచెందేందుకు మేం కృతనిశ్చయంతో ఉన్నాం. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు నిర్వహించే కార్యకలాపాలకు మా నుంచి చక్కటి మద్దతు, సహకారం ఉంటుంది. మీతో మా బంధం చాలా అమూల్యమైనది.

రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి మరింత సానుకూల వాతావరణం కల్పించడానికి రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సు అద్భుతంగా ఉపయోగపడుతుంది. అంతేకాదు ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలను రెట్టింపు చేయడానికి ఈ సదస్సు కల్పించిన వాతావరణం ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో ఆర్థిక వ్యవస్థ శర వేగంతో తిరిగి పుంజుకుంది. కోవిడ్ మహమ్మారి విస్తరించి, ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైన పరిస్థితుల్లో కూడా అనేక రంగాలకు మా ప్రభుత్వం సమయానుకూలంగా ప్రోత్సాహం ఇచ్చింది. సుపరిపాలన, సమర్థవంతమైన విధానాలు ఆర్థిక వ్యవస్థకు రక్షణగా నిలవడమే కాకుండా ద్రవ్యలోటును నియంత్రణలో ఉంచింది. అంతేకాకుండా వ్యాపారాలు ప్రమాదంలో పడకుండా చూసింది. ఇదే సమయంలో పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారస్తులకు మరింత సానుకూల వాతావరణాన్ని కల్పించడానికి కోవిడ్ సమయంలో అత్యంత జాగరూకతతో వ్యవహరించి ఒక మార్గాన్ని ఏర్పాటు చేశాం. మౌలికసదుపాయాలను బలోపేతం చేయడమే కాకుండా, ఇంటర్నెట్, బ్రాడ్ బాండ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చి యువతలో నైపుణ్యాలను మరింత బలోపేతం చేశాం.

అత్యంత కీలక సమయంలో ఈ సదస్సును నిర్వహించాం. దేశీయ, విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించడంలో ఈ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు కీలక పాత్ర పోషించినందుకు చాలా సంతోషిస్తున్నాను.

15 సెషన్లు- 100 మంది వక్తలు.

ఈ సదస్సులో భాగంగా వివిధ రంగాలపై 15 సెషన్లు నిర్వహించాం.100 మందికిపైగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌ను కున్న బలాలేంటో చెప్పారు. ఆటోమైబైల్ ఈవీ సెక్టార్, హెల్త్‌కేర్ మెడికల్ ఎక్విప్‌మెంట్, రెన్యువబుల్‌ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్‌అమ్మోనియా, అగ్రి ప్రాససింగ్ మరియూ టూరిజం తదితర రంగాలు.. ఇందులో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌తో సహకారంకోసం మరిన్ని అవకాశాలు అన్వేషించేందుకు యూఏఈ, నెదర్లాండ్స్, వియత్నాం, వెస్ట్రన్‌ఆస్ట్రేలియాలతో మరో నాలుగు సెషన్లు కూడా నిర్వహించాం.

సదస్సులో భాగంగా మేం పెట్టిన ఎగ్జిబిషన్‌ఎరీనా ప్రత్యేకంగా అందర్నీ ఆకట్టుకుంది. ఒక జిల్లా ఒక ఉత్పత్తి ( ఒన్ డిస్ట్రిక్ట్ - ఒన్ ప్రొడక్ట్) థీమ్‌ఆధారంగా 137 స్టాళ్లను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేశాం.

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సందర్భంగా ఈరెండు రోజులపాటు కేంద్రం మంత్రులు, విదేశీ ప్రతినిధులు, దౌత్యవేత్తలు, రాయబారులు, దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి చర్చలు జరపడం సంతోషంగా ఉంది.

ఈ సమావేశాలన్నీ అత్యంత ఫలప్రదంగా సాగాయి. పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపేందుకు మేం చేస్తున్న ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇవ్వడం సంతోషంగా ఉంది.

**352 ఎంఓయూలు రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు.**

రాష్ట్రంతో భాగస్వామ్యానికి సంబంధించి మేం చూపిన ధృఢమైన నిబద్ధత కారణంగా, సానుకూల వ్యాపార పరిస్థితులు కారణంగా ఈ రెండు రోజుల సదస్సులో రూ. 13,05,663 కోట్ల పెట్టుబడికి సంబంధించి 352 అవగాహన ఒప్పందాలు కుదిరాయి. వీటివల్ల 6,03,223 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**ఎనర్జీ రంగంలోనే రూ.8.84 లక్షల పెట్టుబడులు...**

ఒక్క ఎనర్జీ రంగంలోనే రూ. 8,84,823 కోట్లకు సంబంధించి 40 అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాం. 1,90,268 మందికి దీనివల్ల ఉద్యోగాలు వస్తాయి.

**ఐటీ రంగంలో..**

ఐటీ మరియు ఐటీఈ రంగానికి సంబంధించి 56 ఒప్పందాలను కుదర్చుకున్నాం. వీటి విలువ రూ.25,587 కోట్లు. 1,04,442 మందికి ఉద్యోగాలు వస్తాయి.

టూరిజం రంగంలో 117 ఎంఓయూలు కుదుర్చుకున్నాం. రూ.22,096 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా 30,787 మందికి ఉద్యోగాలు వస్తాయి.

**రెన్యువబుల్ ఎనర్జీ గణనీయంగా పెట్టుబడులు..**

గణనీయమైన పెట్టుబడులకు అవకాశాలు ఉన్న రంగాల్లో ఒకటి రెన్యువబుల్‌ఎనర్జీని నేను గట్టిగా చెప్పదలుచుకున్నాను. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, పంప్డ్ స్టోరేజీ మరియు గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సంబంధించి వస్తున్న పెట్టుబడులు పునరుత్పాదక శక్తికి సంబంధించిన క్లిష్టతలను పూర్తిగా తగ్గిస్తాయి. శిలాజ ఇంధన ఆధారిత ఉత్పత్తికి విశ్వసనీయ ప్రత్యామ్నాయాన్ని చూపిస్తాయి. కర్బన రహిత లక్ష్యంగా, గ్రీన్‌ఎనర్జీ దిశగా అడుగులేస్తున్న భారత్‌కు తన లక్ష్యసాధనలో చక్కటి సహకారాన్ని అందిస్తాయి.

**మీ నమ్మకానికి ధన్యవాదాలు...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంమీద, రాష్ట్ర ప్రభుత్వంమీద మీ నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఉంచినందుకు ధన్యవాదాలు. ఎంఓయూలు కుదుర్చుకున్న వారంతా వీలైనంత త్వరగా తమ పెట్టబడులతో రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరుతున్నాను. దీనికోసం అన్నిరకాలుగా రాష్ట్ర ప్రభుత్వం తోడుగా ఉంటుంది. మీ వ్యాపారాలు ప్రారంభించడానికి, పరిశ్రమలు పెట్టేందుకు వేగవంతంగా, ఎలాంటి అడ్డంకులు లేకుండా సదుపాయాలను కల్పిస్తుంది.

వీటిని సాకారం చేసేందుకు ఒక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాల అధికారులు, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై ఈ సదస్సులో కుదిరిన ఒప్పందాలు అమలు దిశగా కృషి చేస్తుంది. మీ రోజువారీ కార్యకలాపాల్లో ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వాటిని ఈ కమిటీ పరిష్కరిస్తూ.. ఈ పెట్టుబడులు ఫలప్రదమయ్యేలా ఆటంకాలు లేకుండా చూస్తుంది.

**సదస్సు వేదికగా రూ.3841 కోట్ల విలువైన 14 యూనిట్లు ప్రారంభం...**

ఈ సదస్సు వేదికగా ఇవాళ రూ.3841 కోట్ల విలువైన 14 పారిశ్రామిక యూనిట్లను ప్రారంభిస్తున్నాం. దీనివల్ల 9,108 మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. కింబర్లే క్లార్క్, బ్లూస్టార్, క్లైమాటెక్, లారస్ ల్యాబ్, హేవెల్స్‌ఇండియా, శారదా మెటల్స్ మరియు అల్లాయిస్ తదితర కంపెనీలు ఈపెట్టుబడులను పెట్టాయి. ఈ కంపెనీలను ప్రారంభించుకోవడం గర్వకారణం.

**పరస్పర ప్రయోజనాల దిశగా....**

రాష్ట్రంలో పెట్టుబడులను సాకారం చేయడం, మరియు పెట్టుబడులు పెట్టేవారికి సహకారం అందించడంలో మా ప్రభుత్వం ఆలోచనా దృక్పథానికి ఇవాళ ప్రారంభం అవుతున్న యూనిట్లు ప్రతిబింబంలా నిలుస్తాయి. ఇవాళ యూనిట్లు ప్రారంభిస్తున్న వారంతా మీ ప్రయాణాన్ని ముందుకు సాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

పెట్టబడిదారులకు ఆహ్వానం పలకడమే కాదు, వారికి మార్గనిర్దేశం చేయడంలో, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడంలో, నైపుణ్యం ఉన్న మానవ వనరులను అందించే చక్కటి వాతావరణం ఇక్కడ లభిస్తుంది.

వ్యాపారాల్లో ఉండే నష్టతరమైన క్లిష్టతలను తగ్గించడంలో మరియు, మీ పెట్టుబడులను సమర్థవంతంగా అమలు చేయడంలో ఇది తోడ్పడుతుంది. దీనివల్ల పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా మీకేకాదు, రాష్ట్రానికి కూడా పరస్పర ప్రయోజనకరంగా ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై మీరు నమ్మకాన్ని ఉంచి, ఈ సదస్సును అద్భుతంగా విజయవంతం చేసినందుకు మీ అందరికీ మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## సింహగిరి అభివృద్ధి కి కేంద్రం నిరంతరం సహకారం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి. కేంద్రము నిరంతరం సహకారం అందిస్తుందని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. పెట్టుబడుల సదస్సులో పాల్గొనడానికి నగరానికి వచ్చిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సర్బా నంద్ సోనోవాల్ ను శనివారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు , విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయము సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘము కార్యదర్శి,వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనముగా సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులకు సింహాద్రినాథుడు జ్ఞాపికలు శ్రీనుబాబు బహుకరించారు. సింహగిరి ఆలయ అభివృద్ధికి కేంద్రం నుంచి మరింత తోడ్పాటు ను అందించాలని శ్రీను బాబు కోరారు. ఇందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు ఇప్పటికే ప్రసాద్ స్కీం కింద 54 కోట్లు నిధులు కేంద్రం మంజూరు చేసినట్లు చెప్పారు. వీలైనంత త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని కూడా కేంద్ర మంత్రి సూచించారు. రెండో విడత కూడా మరింతగా నిధులు మంజూరు చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. కేంద్ర పోర్ట్ లు, వాటర్ వేస్ శాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్ ను సత్కరించిన శ్రీను బాబు మాట్లాడుతూ డాక్ లేబర్ బోర్డ్ నుంచి పోర్ట్ లో విలీనమైన 347 క్యాజువల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గతంలో కూడా ఇదే విషయం పలుమార్లు విన్నవించినట్లు శ్రీను బాబు వివరించారు.

## ఏపీలో రూ. 1000 కోట్ల పెట్టుబడులు.. డా. వంశీకృష్ణ బండి. ఎండీ, హెటెరో గ్రూప్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏపీలో వచ్చే రెండేళ్లలో వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు హెటెరో గ్రూప్ సిద్ధంగా ఉందని ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ డా. వంశీకృష్ణ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో ప్రకటించారు. దీంతో మూడు వేల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఇప్పటికే రూ. 2,500 కోట్ల పెట్టుబడితో 10 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్త హెచ్ఐబి మందుల సరఫరాలో 40 శాతం ఏపీలో తయారైనవేనని తెలిపారు.

## రాష్ట్రంలో 72 ప్రపంచ స్థాయి రైల్వేస్టేషన్లు: కిషన్ రెడ్డి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "సముద్ర ఉత్పత్తులు, రొయ్యలు, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్, పెట్రోలియం, ఇంజినీరింగ్ గూడ్స్ మొదలైన రంగాలలో ఏపీకి గొప్ప వనరులు అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నిరంతరం సహకారం ఇస్తోంది. ఏపీకి మన రైల్వే బడ్జెట్ కేటాయింపులు 2014లో రూ.886 కోట్లు ఉంటే ఇప్పుడు రూ.8406 కోట్లకు అంటే 9 రెట్లు పెరిగాయి. ఆంధ్రాలో 72 ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్లను నిర్మిస్తాం. 3 పారిశ్రామిక కారిడార్లు ఉన్న ఏకైక రాష్ట్రం ఏపీ. విశాఖపట్నం స్మార్ట్ సిటీకి మొత్తం పెట్టుబడి వ్యయం రూ.3000 కోట్లు అవుతుంది." అని కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## ఆల్వార్దాస్ గ్రౌండ్‌లో నేడు నేచురల్ లివింగ్ ఎక్స్‌పో

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేచురల్ లివింగ్ ఎక్స్పో యొక్క 3వ ఎడిషన్, 5 మార్చి, 2023న అల్వార్దాస్ గ్రౌండ్స్లో ఉదయం 9 నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవిఎంసి కమీషనర్, పి. రాజబాబు, గౌరవ అతిథి, జి. హరి వెంకట కుమారి, ఈవెంట్ స్పాన్సర్ & ప్రత్యేక ఆహ్వానితులు, ఓ. నరేష్ కుమార్, వేదిక స్పాన్సర్లు & ప్రత్యేక ఆహ్వానితులు అల్వార్దాస్ గ్రూప్కు చెందిన శ్రీ రాజేంద్ర దాస్ మరియు శ్రీ రవీంద్ర దాస్ మరియు కంకటాలకు చెందిన మల్లికార్జున్ (మల్లిక్) నేచురల్ లివింగ్ ఎక్స్పోను విశాఖ పట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఉమెన్స్ వింగ్ నిర్వహిస్తుంది.

విశాఖపట్నం మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో సహజ, సేంద్రీయ మరియు స్థిరమైన ఉత్పత్తులలో డీల్ చేసే చిన్న తరహా పారిశ్రామికవేత్తలను ఒకచోట చేర్చడం ఎక్స్పో లక్ష్యం. ఎక్స్పో గత 2 సార్లు భారీ విజయాన్ని నేచురల్ లివింగ్ ఎక్స్పోలో సేంద్రీయ ఉత్పత్తి స్టాల్స్, ఆరోగ్యకరమైన బేక్స్, చెక్క ప్రెస్సెస్ నూనెలు, సహజ రంగులద్దిన బట్టలు . వస్త్రాలు, సేంద్రీయ బెల్లం మరియు మిల్లెట్ స్నాక్స్, ఆర్గానిక్ ఆవు పాల ఉత్పత్తులు, ఇంట్లో తయారుచేసిన శిశువు ఆహారాలు మరియు మరెన్నో. ఈ సంవత్సరం మేము స్థిరమైన జీవనశైలి ఎంపికలను ప్రోత్సహించడంలో సహాయపడటానికి మాక్రేమ్ మరియు తాటి ఆకు నేయడం వంటి కార్యాచరణ స్టాల్స్ను పరిచయం చేసాము. నేచురల్ లివింగ్ ఎక్స్పో వి సి సి ఐ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి జీజా వర్ల్రాజ్ విశాఖపట్నంలో సహజమైన మరియు స్థిరమైన జీవనం మరియు వ్యాపారాలను ప్రోత్సహించడం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. ఆమె నాయకత్వంలో వి సి సి ఐ మహిళా విభాగం చేపట్టిన కార్యక్రమాలలో ఇది ప్రతిబింబిస్తుంది.

## కారుణ్య నియామకం కింద ఏడుగురికి ఉద్యోగ నియామక పత్రాలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వివిధ కార ణాలతో మరణించిన ఉద్యోగుల కుటుంబీ కులకు శనివారం మధ్యాహ్నం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా కారుణ్య నియామకం కింద ఏడుగురికి జూనియర్ సహాయకులుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా ఈ సందర్భంగా అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసురావు తదితరులు పాల్గొన్నారు.

## వనరులు, ప్రతిభలో ముందున్న రాష్ట్రం.. ఏపీ: మంత్రి అమర్ నాథ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏపీ పారిశ్రామిక రంగం నుంచి అన్ని రంగాల్లో విశిష్ట ప్రతిభను ప్రదర్శిస్తోందని, పారిశ్రామిక వేత్తలకు ఆంధ్రప్రదేశ్ ఓ అవకాశాల గనిగా ఉంటోందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ పేర్కొన్నారు. వనరులు, ప్రతిభావంతమైన ఉద్యోగుల లభ్యతలో రాష్ట్రం ముందు వరుసలో నిలుస్తుందన్నారు. యంగ్ లీడర్ సీఎం జగన్ డైనమిక్ నాయకత్వంలో భారతదేశ ఆర్థిక ఇంజిన్‌గా ఏపీని అభివృద్ధి చేయడానికి అందరితో కలిసి పనిచేయడానికి రాష్ట్రం సదా సిద్ధంగా ఉంది.

## రూ.818 కోట్ల పెట్టుబడులను ప్రకటించిన అపాచీ గ్రూప్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "ఏపీలో పెట్టుబడులను కొనసాగించడానికి ఎంతో ఆనందిస్తున్నాం. రాష్ట్రంలో మరో 100 మిలియన్ డాలర్లు (సుమారు రూ.818 కోట్ల) పెట్టుబడులతో ప్రపంచ స్థాయి ఫుట్ వేర్ ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని పెట్టనున్నాం. తద్వారా తిరుపతి జిల్లాలో 10 వేల మందికి ఉపాధి లభించనుంది." అని అపాచీ అండ్ హిల్ టాప్ గ్రూప్ భారత కార్యకలాపాల డైరెక్టర్ సెర్గియోలీ తెలిపారు.

## సుధాకర్ గెలుపు కోసం వైకాపా విస్తృత ప్రచారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామ రాజు, యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ ను ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి నిలబెట్టడం జరిగింది వారికి పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనీ కోరారు. వీరితోపాటు 83వ వార్డ్ కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మీ, శనివారంస్థానిక గాంధీనగరం హైస్కూల్, ఉడ్ముపేట ప్రాథమిక పాఠశాల, పెద్ద హైస్కూల్ లలోవిస్తృతంగా ప్రచారం నిర్వహించి వైకాపా అభ్యర్థిని గెలిపించాలనిఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు. కొండూరు రవి, మూనూరు శ్రీనివాసరావు,రాజా సతీష్,ఆడారి శ్రీనివాసరావు, ఆకుల సంతోష్, కుండల రామకృష్ణ, ఉగ్గిన అప్పారావు, సింగంపల్లి నాగరాజు, కూండ్రపు సత్తిబాబు, నంబారి అప్పారావు,బొండా శంకరరావు, పేఱూరి కళ్యాణ్,కోణ ఉమ,డొంక సత్తిబాబు, బొడ్డేడ శివ కృష్ణ,బంగారి చంటి,కారుకుండి కన్నబాబు,బొండా వాసు, ,వేల్పుల గణేష్, పాల్గొనడం జరిగింది.

## పార్వతీపురం టౌన్ రైల్వేస్టేషన్ తొలగించడం లేదు : రైల్వే డిఆర్ఏం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎమ్మెల్యే జోగారావు విజ్ఞాపన మేరకు రైల్వే స్టేషన్లో మరిన్ని ఆధునీకరణ పనులతో పాటు మౌలిక సదుపాయాల కల్పన, బెలగాం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంలకు చర్యలు తీసుకుంటామని డిఆర్ఎంహామీ ఇచ్చారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మన పార్వతీపురం ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడం జరుగుతుందని అదేవిధంగా మరింత అభివృద్ధిని చేసేందుకు తాము శాయి శక్తుల కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలియజేసారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ ను ఎత్తివేస్తున్నారని ఇటీవల ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు, కొంతమంది స్వార్థపరులు వారి రాజకీయ లబ్ధికోసం, స్వార్థ పూరిత ప్రయోజనం కొరి ఏదో విధంగా ప్రజల వద్దకు వెళ్లాలని ఆలోచనతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా టౌన్ రైల్వే స్టేషన్ ఎత్తివేస్తున్నారని తప్పుడు ప్రచారం చేసి ఈ ప్రాంత ప్రజలలో లేనిపోని అపోహలను సృష్టించాలనే ప్రయత్నం చేసిన ప్రతిపక్ష నాయకులకు, స్వార్థపరులకు మేము ఒకటే చెప్ప దలుచుకున్నామన్నారు.ఈ మధ్యనే మూడు రోజుల క్రితం ఈ పార్వతీపురం ప్రాంతానికి రైల్వే డివిజన్ మేనేజర్ ను పిలిపించి వారిచే స్పష్టమైన ప్రకటన చేయించడం జరుగుతుందని చెప్పిన మాట ప్రకారం శనివారం రైల్వే డివిజన్ మేనేజర్ పార్వతీపురం విచ్చేసిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా కలుసుకొని మన ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించే అంశం టౌన్ రైల్వే స్టేషన్ పై గల అపోలను తొలగించేందుకు డిఆర్ఎం ని బెలగాం రైల్వే స్టేషన్లో కలుసుకొని ఈ విసయంపై స్పష్టత అడగగా ఈ ప్రాంతంలో రెండు రైల్వేస్టేషన్లలో ప్రయాణికులకు యధావిధిగా సేవలు అందించడం జరుగుతాయని, బెలగాం ప్రాంతం రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల్లో భాగంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని దీంతోపాటు టౌన్ రైల్వే స్టేషన్ యధావిధిగా కొన సాగుతుందని స్పష్టం చేశారని ఎమ్మెల్యే అలజంగి జోగారావు మీడియా ముఖంగా పార్వతీపురం ప్రజలకు తెలియజేశారు.

గతంలో కూడా ప్రతిపక్ష నాయకులు మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ కి మేము హెచ్చరించడం జరిగింది ఏంటంటే ప్రజలకు అబద్ధపు మాటలు, మోసపూరిత ప్రకటనలు చేయద్దు అని చెప్పడం జరిగింది అని, మరీ ముఖ్యంగా ఈ ప్రంతలో ఉండే వ్యాపార వర్గాల వారిచే మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అతి ఎక్కువ మన్ననలు పొందుతుందనే దురుద్దేశంతో ఇటువంటి ప్రకటనలు చేయడం జరిగిందని తామైతే భావిస్తున్నామని, మరి ముఖ్యంగా పట్టణ ప్రజలకు గాని ఈ ప్రాంత ప్రజలకు గాని ముఖ్యంగా చెప్ప దలుచుకున్నది ఏంటంటే డిఆర్ఎం చెప్పినట్లు రెండు రైల్వేస్టేషన్లో కూడా కొనసాగడం జరుగుతాయని అదేవిధంగా ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు రెస్ట్ రూమ్, డ్రింకింగ్ వాటర్ బెల్గాం రైల్వే అండర్ బ్రిడ్జి సదుపాయాలు కల్పించమని డిఆర్ఎం ని కోరగా అవి త్వరలోనే చేసి పెడతామని కూడా వారు చెప్పడం జరిగిందని



తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో డబ్బులు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు అభివృద్ధిని చేయడం జరుగుతుందని ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు లేనిపోని అపోహలకు ఆస్కారమిస్తూ ప్రజలలో గందరగోళం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ప్రతిపక్ష నాయకుల చేష్టలను ఖండించారు.పార్వతీపురం ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే అసత్య ప్రకటనలను ప్రతిపక్ష టీడీపీ నాయకులు ఇకనైనా మానుకోవాలి - లేదంటే ప్రజలలో మరింత పలుచనై వారి ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుంది, 2019 ఎన్నికల్లో పట్టిన గతే మళ్లీ వచ్చే 2024 ఎన్నికల్లో పునరావృతం అవుతుంది అని సుతిమెత్తగా ఎమ్మెల్యే హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పార్వతీపురం మండలం పార్టీ అధ్యక్షులు బొమ్మ రమేష్, వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు వెంట పాల్గొన్నారు.

## టీకాలు వేయలేని పిల్లలు ను గుర్తించాలి



**పార్వతీపురం/సీతానగరం , (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక టీకా కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం వైద్య సిబ్బంది పక్కాగా నిర్వహించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన మండలంలో మరిపివలస , ఇప్పల వలస , చెల్లంనాయుడు వలస , కృష్ణారాయపురం గ్రామాల్లో వైద్య సిబ్బంది నిర్వహించిన చిన్న పిల్లల టీకా కార్యక్రమాన్ని శనివారం పర్యవేక్షణ చేశారు. టీకా అర్హుల జాబితా , ఏ టీకాలు వేస్తున్నది , సంబందించిన టీకా కార్డులను , రికార్డులను పరిశీలించారు. ప్రతీ టీకా యొక్క వివరాలు రికార్డుల్లో పక్కాగా ఉండాలని ఎప్పటికప్పుడు ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు.

అదేవిధంగా టీకా కార్యక్రమంలో నిర్దేశించబడిన అన్ని సూచనలు పాటించాలని ముఖ్యంగా వ్యాక్సిన్ వయల్ పై ఇచ్చిన సమయం , తేదీ , నమోదు చేయాలని , క్యారియర్ లో ఇస్ ప్యాక్ స్థితి ని పరిశీలించాలని , ఎవరైనా పిల్లలు టీకా వేయబడని వారుంటే గుర్తించాలని , టీకా కేంద్రంలో అత్యవసర మందుల కిట్ ఉంచాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అనంతరం డి ఐ ఒ జగన్మోహనరావు చిన్నారుల గృహ సందర్శన లు చేసి షెడ్యూల్ ప్రకారం టీకా వేయబడినదీ , లేనిది పరిశీలించారు. తదుపరి టీకా గడువు తేదీని ముందుగానే వారికి గుర్తు చేయాలని వైద్య సిబ్బంది సూచించారు.

వేసవికాలంలో పిల్లల పట్ల తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తలను వైద్య సిబ్బంది కి , అంగన్వాడీ సిబ్బంది కి , పిల్లల తల్లులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి , వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లు



**విజయనగరం:** ఎంఎల్‌సి ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. ఆమె శనివారం ఎస్‌కోట మండలంలో పర్యటించారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో లైట్లు, ఫ్యాన్లు తదితర , త్రాగునీరు తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్రాగునీరు క్యూలైన్లకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌కు వేర్వేరుగా బారికేడ్లు ఏర్పాటు చేసి, క్యూలైన్లు నిర్వహించాలని సూచించారు. ఎండ తగలకుండా షామియానా ఏర్పాటు చేయాలన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లకు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, ఓటుకు ఆధార్ సీడింగ్‌పై బిఎల్‌ఓలను ఆరా తీశారు. ఈ రోజు సాయంత్రానికి ఓటర్ స్లిప్పుల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు.

పాఠశాలలోని 9,10 తరగతులను కలెక్టర్ సందర్శించారు. పదోతరగతి విద్యార్థులతో మాట్లాడి, వారు పరీక్షలకు సిద్ధమవుతున్న తీరును తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన సిలబస్‌పై ఆరా తీశారు. పరీక్షల్లో అత్యధిక మార్కులను పొందాలని, శతశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను తనిఖీ చేశారు. ట్యాబ్ ద్వారా వారు ఎన్ని పరీక్షలకు హాజరైనదీ ఆరా తీశారు. ప్రతీ విద్యార్థీ తప్పనిసరిగా ప్రతిరోజూ పాఠశాలకు ట్యాబ్‌ను తీసుకురావాలని ఆదేశించారు.

తిమిడి గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎన్ని ఎకరాల సర్వే చేస్తున్నదీ ఆరా తీశారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో తాశిల్దార్ డి.శ్రీనివాస్, రీసర్వే డిప్యుటీ తాశిల్దార్ పి.కీర్తన, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా రబీ 2022-23 సీజను లో సాగు చేసిన అపరాల కొనుగోలుకు నమోదు ప్రక్రియ ప్రారంభం



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** జిల్లా వ్యాప్తంగా రబీ 2022-23 సీజను లో అపరాల కొనుగోలుకు నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నాఫెడ్ మరియు మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రబీ 2022-23 సీజను లో సాగు చేసిన అపరాల కొనుగోలుకు గాను నమోదు ప్రక్రియ ప్రారంభించుట జరిగినది. క్వింటా మినుములకు రూ.6600/- మరియు క్వింటా పెసలకు రూ. 7755/- గా మద్దతు ధర నిర్ణయించడమైనది. కావున, అపరాలు సాగుచేసి ఈ - క్రాపు, ఈ - కెవైసి చేయించుకున్న రైతులు తమ ఉత్పత్తులను మద్దతు ధరకు విక్రయించుటకు గాను తమ పరిధిలో గల రైతు భరోసా కేంద్రాలలో పేర్లను నమోదు చేయించుకోవలెను. తమ పంటను విక్రయించదలచిన రైతులు తప్పనిసరిగా నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పంటను శుభ్రపరచి, జల్లెడ పట్టి సిద్ధం చేసుకోవలెను - ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగ పరచుకోవలసిందిగా జాయింట్ కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్నికలు అయ్యేవరకు స్పందన రద్దు

**విజయనగరం:** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నిక కు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోమవారం ప్రజల నుండి వినతులు స్వీకరించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని డి.ఆర్.ఓ ఎం.గణపతి రావు ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత తిరిగి స్పందన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. స్పందన కు వచ్చే అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆడారి ఆనంద్ కుమార్ గారు, సమన్వయకర్త, విశాఖ పశ్చిమ నియోజకవర్గం, వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయం ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైయస్సార్ సిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా విశాఖ డైరీ చైర్మన్, పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు గడపగడపకు ప్రచారం నిర్వహించిన 57వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ మరియు రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి. ఈరోజు ఉదయం 8 గంటల నుండి 57వ వార్డు పరిధి గల సాకేతపురం I&II, ఎస్ వి కే నగర్, కొబ్బరి తోట ప్రాంతాలలో గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు.. మార్చి 13వ తేదీన నిర్వహించినటువంటి ఎన్నికల్లో వైయస్సార్సీపి పార్టీ తరపున పోటీ చేయుచున్న ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటుగా వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనరులు అప్పు, కృష్ణవేణి, ప్రసాద్, మోహన్‌లి ఎమ్మెల్సీ అబ్జర్వర్లు రవీంద్ర పట్నాయక్, పీవీ రమణ గారు గృహ సారథులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రచయిత కవి సంపాదకుడు మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి



మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా అచ్చ తెలుఉగు సాహిత్యంలో పేరెన్నికగన్న కవులలో ప్రముఖుడు. ఆంధ్ర కల్హణ, కళాప్రపూర్ణ బిరుదాంకితులు. ఈయన 1920, మార్చి 5న తన మాతామహుడైన ఆకొండి రామ్మూర్తిశాస్త్రి ఇంట్లో ఐలెండు పోలవరం గ్రామంలో జన్మించారు. తల్లి లచ్చమ్మ, తండ్రి సత్యన్నారాయణమూర్తి. వీరి బాల్యం పల్లిపాలెం గ్రామంలో గడిచింది. మహేంద్రవాడ సుబ్బరాయశాస్త్రి, ఓలేటి వెంకటరామశాస్త్రిల వద్ద కావ్య, వ్యాకరణాలు చదివారు. ఆంధ్ర భాషమీద ఉన్న అపారమైన అభిమానంతో 1939లో ఆంధ్రి అనే మాసపత్రికను ప్రారంభించారు. ఈ పత్రిక ఆనాటి పండితుల, పరిశోధకుల అభిమానం చూరగొంది. ఈ పత్రిక సాహిత్య మాసపత్రికలలో మేల్తరమైనది, అందలి ప్రతి వ్యాసానికి, కవితలకు శాస్త్రి పుటకు దిగువ పాద గమనికలు వ్రాసేవారు. ఈ పాద గమనికలలో వ్యాసంకాని, కవిత కాని బాగుగా ఉంటే వానిని శ్లాఘించే వాడు, లేకపోతే ఎంతటి మహాకవి రచయైన శాస్త్రి విమర్శకు లోనుకావలసిందే.ఇందులో ఆనాడు లబ్ధ ప్రతిష్ఠులైన పండితులు, కవులు, రచయితలనేకుల రచనలు ముద్రింపబడ్డాయి. ఈ పత్రిక 1941 నవంబర్ వరకు నడిచింది. ఈయన 1940లో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి విద్వాన్ పరీక్ష ఉత్తీర్ణులయ్యారు. 1940-44ల మధ్యకాలంలో 'సూర్యరాయాంధ్ర నిఘంటువు' నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1947లో ఆయన నివాసం రాజమండ్రికి మార్చి వీరేశలింగ ఆస్తికోన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా చేరి 1974 వరకు అ పాఠశాలలోనే పనిచేసి పదవీవిరమణ చేశారు. ఈయన రచనల్లో ముఖ్యమైనది ఆంధ్ర పురాణం. ఈ కృతికిగాను ఆయనకు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డు లభించింది. ఆంధ్ర పురాణము, ఆంధ్ర రచయితలు ఆయన రాసిన ఇతర ప్రముఖ రచనలు. వీరు 7 నవంబర్ 1992 న మరణించారు.

డా జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108

## మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఘనంగా సంబరాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అన్నయ్య మెగా స్టార్ చిరంజీవి నటించిన గ్యాంగ్ లీడర్ మూవీ రీ రిలీజ్, వాల్తేరువీరయ్య మూవీ 50 రోజులు పూర్తీ చేసుకున్న సంధర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా యువ మెగా ఫ్యామిలీ సేవా సంఘం అధ్వార్యం లో సౌందర్య థియేటర్ దగ్గర కేక్ కట్ చేసి షీల్డ్ ఇవ్వడం స్టాఫ్ అందరికీ గిఫ్ట్ పంచటం జరిగినది. ఈ కార్యక్రమం లో యువ మెగా ఫ్యామిలీ సేవా సంఘం అధ్యక్షుడు రాజాన రాంబాబు , వైస్ ప్రెసిడెంట్ బంటు శిరీష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొర్లి చంటి రామ్ చరణ్ యువ శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిపురపు గౌరి శంకర్ , తోమస్,జనసేన నాయకులు చందక అనిల్ , వంగల దాలినాయుడు , సౌందర్య ప్రొప్రైటర్ సంకా శరత్ , మెగా అభిమానులు పాల్గొన్నారు జై చిరంజీవ జై జై చిరంజీవ అని నినాదాలు చేసారు.

## గృహ నిర్మాణాల ప్రగతి స్పష్టంగా కనిపించాలి



**పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని మంజూరైన గృహ నిర్మాణాల ప్రగతి స్పష్టంగా కనిపించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. సాలూరు అర్బన్ గుమడాం గృహ నిర్మాణ కాలనీ లే అవుట్ లోని ఇళ్ల నిర్మాణాల పురోగతిని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునాది స్థాయి నుండి ఇంటి పైకప్పు స్థాయి వరకు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ డి ఈ జి. సోమేశ్వర రావు ను ఆదేశించారు. నిర్మాణాలకు మంచినీటి సౌకర్యం , ఇంటర్నల్ రోడ్ల ను పరిశీలించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ కల్పించిన అవకాశాన్ని వినియోగించుకొని త్వరితగతిన ఇళ్లు నిర్మించుకొనేలా గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గృహ నిర్మాణ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. నిర్మాణాలకు అవసరమైన సామాగ్రి సకాలంలో అందించి వేగవంతం చేయాలని అన్నారు .

లిటిడ్కో ఇళ్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్.

సాలూరు అర్బన్ టిడ్కో ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు నిర్మాణాలు పూర్తి అయినవి, నిర్మాణంలో ఉన్న ఇళ్ల వివరాలను గృహ నిర్మాణ శాఖ ఏ ఈ ప్రవీణ్ ను ప్రశ్నించారు. 1248 ఇళ్లు నిర్మాణాలకు కేటగిరీ ఏ లో బ్లాక్ కు 48 ఇళ్లు చొప్పున 24 , బ్లాక్ బి కేటగిరీ లో రెండు పూర్తి అయ్యాయని , మరో 48 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని ఏ ఈ తెలిపారు. కాలనీలో రహదారులు, డ్రైనేజీలు నిర్మాణం, తాగునీటి ట్యాంక్ ను పరిశీలించారు. అనంతరం నాడు నేడు క్రింద నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హెచ్. శంకర రావు, తశీల్దార్ కె.భాను ప్రసాద్, ఎంపీడీఓ జి.పార్వతీ, గృహ నిర్మాణ శాఖ అర్బన్, రూరల్ ఏ ఈ లు టి.శ్రీనివాస రావు, కె.సత్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెంట్ డా, వేణుగోపాల్ , అర్ ఎమ్ ఓ డా,శ్రీను బాబు, వైద్యులు రత్న కుమారి, తదితరులు, పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి భక్తులకు ఎన్నాళ్లకు శుభవార్తో?



తిరుమలకు కొండపై నడుచుకుంటూ వచ్చే భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. అలిపిరి, శ్రీవారిమెట్టు నడక మార్గాల్లో వచ్చే భక్తులకు త్వరలో దివ్యదర్శనం టోకెన్లు జారీ చేయనున్నట్లు ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలకు నడక మార్గాల్లో వచ్చే భక్తుల్లో 60శాతం మంది వద్ద దర్శన టికెట్లు ఉండటం లేదని గుర్తించామని, అందుకే ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అది పూర్తవగానే టోకెన్ల జారీని ప్రారంభిస్తామని, దివ్యదర్శనం టోకెన్ల జారీపై సర్వే నిర్వహించి.. విధి విధానాలను ఖరారు చేస్తామన్నారు.

లక్కీడిప్ ద్వారా ఆర్జిత సేవా టికెట్లు శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతతో మరింత పారదర్శ కంగా, వేగంగా సేవలు అందిస్తున్నా మన్నారు. తిరుమలలో గదుల అందుబాటు ను బట్టి వృద్ధులు, దివ్యాంగులకు క్రింది అంతస్తుల్లోనే గదులు కేటాయిస్తున్నాన్నారు. ఆధార్ ద్వారానే ఆర్జిత సేవా టికెట్లు పొందేలా ఏర్పాటు చేస్తామని, ప్రతిరోజు లక్కీడిప్ ద్వారా ఆర్జిత సేవా టికెట్లు పొందేం దుకు ముందు రోజు తిరుమలలో పేర్లు రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

కాళ్లు కాలకుండా వైట్ పెయింట్ వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అనధికారికంగా స్నాక్స్, కూల్ డ్రింక్స్ అమ్ముతున్న కొందరిని అరెస్ట్ చేయడం జరిగింది. ఇకపై ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నాలుగు మాడ వీధుల్లో ఎండ కారణంగా భక్తులకు కాళ్లు కాలకుండా వైట్ పెయింట్, మ్యాట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

అంగప్రదక్షిణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వడం వల్ల అధిక సమయం వేచి ఉండాల్సి వస్తోందని, భక్తుల విజ్ఞప్తి మేరకే ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు జలప్రసాద కేంద్రాల్లో నీటిని పరీక్షిస్తామని, డ్యామ్‌లోని నీటిని కూడా పరీక్షించిన తరువాతే సరఫరా చేస్తున్నామన్నారు. గదుల కేటాయింపు కేంద్రాల వద్ద త్వరలో తక్కువ ధరకు భక్తులకు టప్పర్ వేర్, రాగి బాటిళ్ళను అందుబాటులో ఉంచుతామని, డెబిట్, క్రెడిట్ కార్డ్ ద్వారా కాషన్ డిపాజిట్ చెల్లించి ఉంటే మూడు రోజులలో అదే అకౌంట్‌కి డబ్బులు జమవుతాయని తెలిపారు.

శ్రీవాణి భక్తులకు 88 గదులు శ్రీవాణి దర్శన టికెట్లు కలిగిన వారికి తిరుమలలోని ఎస్ఎన్‌జీహెచ్, ఏటీజీహెచ్ అతిథి గృహాల్లో 88 గదులు కేటాయిస్తామని, శ్రీపద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రిలో నెలలో రెండు గుండెమార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఏప్రిల్ మొదటి వారానికి తిరుమలకు 10 ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని.. వీటిని ధర్మరథం బస్సుల స్థానంలో ఉపయోగిస్తామన్నారు.

# రాష్ట్రంలో అన్నీ దివాలా తీసినా కోర్టులు మాత్రం కళకళలాడుతున్నాయి

మంగళగిరిలో జరిగిన టీడీపీ లీగల్ సెల్ రాష్ట్రస్థాయి సదస్సులో పార్టీ అధినేత చంద్రబాబు ప్రసంగించారు. టీడీపీలో అప్పట్లోనే 47 మంది అడ్వొకేట్లు ఉండేవారని వెల్లడించారు. యనమల, బాలయోగి, యర్రన్నాయుడు, ఆలపాటి, నక్కా ఆనంద్ బాబు వంటి అడ్వొకేట్లను అప్పట్లోనే ఎంపిక చేశామని చెప్పారు.

ఇటీవలి వరకు టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడిగా పనిచేసిన సీనియర్ అడ్వొకేట్ కనకమేడల రవీంద్రకుమార్ రాజ్యసభకు కూడా వెళ్లారని చంద్రబాబు వివరించారు. "నేను 1978లో తొలిసారి ఎమ్మెల్యేను అయ్యాను. ఇప్పటివరకు 45 ఏళ్లు గడిచాయి. అయితే ఎంతోమంది ముఖ్యమంత్రులుగా వచ్చినా రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. టీడీపీ అధికారం చూసింది, ప్రతిపక్షంలోనూ ఉంది. కానీ ఇంత నీచమైన రాజకీయాలను మాత్రం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. ఇప్పుడే మొట్టమొదటిసారి చూస్తున్నాను. ఈ ప్రభుత్వంలో అందరూ దివాలా తీశారు కానీ, కోర్టులు మాత్రం కళకళలాడుతున్నాయి... అడ్వొకేట్లు మాత్రం బాగున్నారు. అందుకు కారణం వీళ్లు చేసే అరాచకాలు... అరాచకాలు పెరుగుతూ ఉంటే ప్రజలు ఎక్కడికి వెళతారు... నేరుగా కోర్టుల దగ్గరకో, లేక అడ్వొకేట్ల దగ్గరకో రావాలి. ఇవాళ జరుగుతోంది అదే. కొన్నిరోజులు పోతే అడ్వొకేట్లకు డబ్బులు కూడా ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. ఇంత విధ్వంసం చేసిన ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదు. భవిష్యత్‌ను అంధకారం చేసే పనిలో ఉన్నారు" అని విమర్శించారు.

# డాక్టర్ మణి భూషణ్ "ఉగాది ఘంటా సువర్ణ కంకణ విశిష్ట పురస్కారం" కు ఎంపిక

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ మరియు టీవీ టూరిజం ఫౌండర్ అధినేత జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ దర్శకుడు డాక్టర్ మణి భూషణ్ కు ఉగాది ఘంటా స్వర్ణ కంకణ విశిష్ట పురస్కారం ఈ నెల 5 వ తారీఖున హైదరాబాద్ హరిహర కళాభవన్ లో సీవీ రామన్ అకాడమీ సేవ సాంస్కృతిక సంస్థ 27 వార్షికోత్సవం సందర్భంగా జరుపుతున్న ఉగాది మహోత్సవం ఘంటా సువర్ణ కంకణ అవార్డుల సంబరాల లో భాగంగా జాతీయ స్థాయి లో సమాజానికి విశేష సేవలు అందించిన పలువురికి అవార్డులు అందిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి మహేంద్రవాడ వెంకటేశ్వరరావు ఆహ్వానం ద్వారా ఈ విశిష్ట పురస్కారాన్ని డాక్టర్ మణి భూషణ్ కు ఎంపిక చేసి అందిస్తున్నట్టు తెలిపారని హీరో నిర్మాత ఆదిత్య భూషణ్ తెలియజేసారు. ఈ సందర్భంగా , గత 25 సంవత్సరాలుగా ఎన్నో సేవలు నిరాటంకంగా , పర్యాటక రంగ అభివృద్ధికి , సమాజ హితానికి చేస్తూ , ఎన్నో చైతన్యవంతమైన లఘు చిత్రాలు తీసి రాష్ట్ర , జాతీయ స్థాయి అవార్డులు పొంది , నిరంతరం వినూత్నమైన ఆలోచనలతో పర్యావరణం , బాషా , సంస్కృతి , సంప్రదాయం , సాహిత్యం , చిత్రకళా , పర్యావరణం , ప్రకృతి , రహదారి భద్రత , పర్యాటకం , దేవాలయ పరి రక్షణ చిత్రాలు , భారతీయ శిల్పకళా , పురాతన కట్టడాల అభివృద్ధి , మానవత్వం , ప్రేమ , విజ్ఞానం , ఆధునిక వైద్య విధాన పద్ధతులు పై అవగాహన, మానసిక వికలాంగుల కోసం మనో విహార యాత్రలు , గిరిజన పిల్లల ఆరోగ్యం మరియు విద్య పై సమకాలీన పద్ధతులు అధ్యయనం , వాటర్ అండ్ శానిటేషన్ పై ఉద్యమం , వ్యక్తి మరియు పరిసరాల పరిశుభ్రత తో కరోనా లాంటి జాతిని నాశనం చేసే వైరస్ ల నుండి రక్షణ పై అవగాహన,



వృద్ధులకు ఆసరా , పేద వాళ్ళకి సహాయం , మహిళా సాధికారత కోసం ఉచిత శిక్షణలు , నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన, ప్రపంచ పర్యాటకులకు ఉత్తమ సాంకేతికత తో ఉచిత గైడెన్స్ మరియు హెల్ప్ లైన్ నిర్వహణ , వేలాదిమందికి ఉచిత కంప్యూటర్ విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన గురుబ్రహ్మ , ఒకటేమిటి అందరి కి ఏదో విదంగా తన సేవలు అందించి ఎనలేని అభిమానం పొంది , కన్న తల్లితండ్రులకు మంచి పేరు తో కూడిన ఆనందాన్ని ఇచ్చి, కుటుంబం అంటే మనం అనే రీతిలో వారికీ సమాజం పట్ల భాద్యతను నేర్పిస్తూ గౌరవాలు అందుకుంటూ గౌరవిస్తూ తనదైన ముద్రవేసి ఎన్నో అవార్డులు , రివార్డులు పొందిన దర్శకుడు రచయత డాక్టర్ మణి భూషణ్ గారి తెలంగాణ రాష్ట్రము లో అంగరంగ వైభవంగా జరుగుతున్నా ఉగాది పురస్కారాల అవార్డుకు ఎంపిక చేసినందుకు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ తరుపున సీవీ రామన్ అకాడమీ కి ధన్యవాదాలు తెలుపుతన్నామని, ఈ అవార్డు మణి భూషణ్ గారి మకుటం లో మరో కలికితురాయి గా మిగిలిపోతుందని సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఆదిత్య భూషణ్ తెలిపారు.

ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఎడిటర్ నీరజ , సీఈఓ సీత రామస్వామి , కిషోర్, కిరణ్మయి , రామారావు , హిమ బిందు పలువురు ప్రముఖులు డాక్టర్ మణి భూషణ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలకు మరింత బాసటగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క గృహ సారథులుపై కలదు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం 11వ వార్డు సచివాలయం పరిధిలో గల 22వ వార్డు గృహ సారుదులతో ప్రత్యేక సమావేశమై వారిపై గల బాధ్యతల గురించి తెలిపి ఎమ్మెల్యే అలజంగి జోగారావు దిశానిర్దేశం చేసారు.పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల వార్డు సచివాలయంల వారీగా గృహ సారదులతో వరుస పరిచయ సమీక్ష కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు శనివారం నాడు బెలగాం ప్రాంతంలో సౌందర్య థియేటర్ రోడ్డు, రవీంద్ర భారతి పాఠశాల ప్రక్కన గల వైసీపీ నాయకులు వెలమల బాబ్జీ నివాసం వద్ద 11వ వార్డు సచివాలయం నకు చెందిన 22వ వార్డు కన్వీనర్లు, గృహ సారథులు మరియు కార్యకర్తలతో కలిసి నిర్వహించిన గృహసారదుల పరిచయ వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జోగారావు పాల్గొని గృహ సారథులను ఒక్కొక్కరిగా పరిచయం చేసుకొని వారి వివరాలను అడిగి తెలుసుకుని వారి యొక్క బాధ్యతలను, విధి విధానాలను పార్టీ అభివృద్ధిలో వారి



భాగస్వామ్యం పై కూలంకుషంగా వివరించడంతో పాటు ఈనెల 18వ తేదీ నుంచి గృహ సారథులు అంతా ఇంటి ఇంటికి వెళ్లి నిర్వహించ బోయే "జగన్ అన్నే మా భవిష్యత్తు" ప్రచార కార్యక్రమం నిర్వహణపై అనుసరించాల్సిన విధి విధానాలపై వారికి సవివరంగా వివరించడం జరిగినది.పార్వతీపురం పురపాలక సంఘంలో వార్డు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు మీ మీ పరిధిలో గల ప్రతీ ఇంటి ఇంటికి వాలంటీర్లు సహకారంతో వెళ్లి వారి యొక్క అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం, అలానే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను కూడా వివరించడంతో పాటుగా ప్రత్యేకంగా కి ఈ మూడన్నరేళ్ళ కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలను వివరించి ప్రతీ కుటుంభం నుంచి ప్రజలందరి పూర్తి మద్దతు కోరుతూ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని అందుకు వారి దీవెనలు అందివ్వాలి అని కోరాలన్నారు. రానున్న కాలంలో వైసీపీ పార్టీని మరింత బలోపేతం చేస్తూ వచ్చే ఏడాది రానున్న 2024 సాధారణ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఘన విజయం సాధించడమే ప్రధాన కర్తవ్యంగా చేసుకుని సీఎం వైఎస్ జగన్ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క కార్యకర్త, నాయకులపై కలదు అని అందుకు ముందుగానే పార్టీ కేడర్ అంతా సమాయత్తం అవ్వాలి అని మరీ ముఖ్యంగా రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలలో జోరుగా పాల్గొనాలి అని ఎమ్మెల్యే కేడర్ కు దిశా నిర్దేశనం చేయడం జరిగినది.ఈ పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ జేసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, ఏఎంసి వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు, వార్డు కన్వీనర్లు ఆకుల శ్రీనివాసరావు, అర్విఎస్ కుమార్, బి ఆదినారాయణ, తాడ్డి శంకర్రావు, ఏం తవిటి నాయుడు, ఏస్ సందీప్ కుమార్, వెలమల దానబాబు, బి సురేష్, వార్డు గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ,పంజాబ్ ప్రజలకి శుభాకాంక్షలు !

-పార్థసారథి పోట్లూరి

ఢిల్లీ ప్రజలకి శుభాకాంక్షలు ఎందుకు ?

ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ని సిబిఐ అరెస్ట్ చేసింది! ఆరు నెలల పాటు సాగిన ఉత్కంఠ అనంతరం ఎట్టాకేలకి ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి ని అరెస్ట్ చేయగలిగింది సిబిఐ !

ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ని అరెస్ట్ చేయడానికి సిబిఐ కి ఆరు నెలలు ఎందుకుపట్టింది ?

బలమయిన సాక్ష్యాధారాలు దొరికే వరకు సిబిఐ మనీష్ సిసోడియాని అరెస్ట్ చేయకుండా ఊరుకుంది?

అవును బలమయిన సాక్ష్యాధారాలు దొరికితేనే కానీ మనీష్ సిసోడియాని అరెస్ట్ చేయకూడదు అని బలంగా తీర్మానించుకుంది సిబిఐ.

మరి గత ఆరునెలలుగా దొరకని సాక్ష్యాధారాలు ఇప్పుడు దొరికాయా ?

అవును! సాక్ష్యాధారాల కోసం సిబిఐ వేచి చూసింది కానీ అవి అంత సులభంగా దొరకలేదు!

**కేజ్రీవాల్ గుంట నక్క కుట్రలు!**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తనదగ్గర ఒక్కటంటే ఒక్క మంత్రిత్వ శాఖని అట్టిపెట్టికోలేదు ! ఇదో రికార్డ్ భారత దేశ ముఖ్యమంత్రుల ని పోల్చి చూస్తే ఇప్పటివరకు. కేజ్రీవాల్ అనే వ్యక్తి కేవలం ఢిల్లీ ముఖ్యమంత్రి మాత్రమే ! అన్ని మంత్రిత్వ శాఖలు తన అనుచరులకి కట్టబెట్టాడు తప్పితే తన వద్ద ఒక్క శాఖని కూడా ఉంచుకోలేదు ! ఎందుకని ? జస్ట్ ఏదన్నా అవినీతి ఆరోపణలు వస్తే అవి తన అనుచరులు చేసినవి అని తప్పించుకోవడానికి వేసిన ప్లాన్ ఇది.

పోనీ ఒక్కకరికి ఒక్కో శాఖ ఇచ్చాడా ? లేదు ఇవ్వలేదు. తనకి అత్యంత విశ్వశనీయులు అయిన సత్యేంద్ర కుమార్ జైన్ మరియు మనీష్ సీసీడియాలకి ఎక్కువ సంఖ్యలో శాఖలు అప్పచెప్పాడు కేజ్రీవాల్.

1. సత్యేంద్ర కుమార్ జైన్ కి అప్పచెప్పిన మంత్రిత్వ శాఖలు: హోమ్ శాఖ, ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, వాటర్ శాఖ, పరిశ్రమల శాఖ, అర్బన్ డెవలప్మెంట్ శాఖ, ఇరిగేషన్ శాఖ, ఫ్లడ్ కంట్రోల్ శాఖ. మొత్తం 8 మంత్రిత్వ శాఖలని ఒక్క సత్యేంద్ర కుమార్ జైన్ కె అప్పచెప్పాడు కేజ్రీవాల్. ఈ మొత్తం 8 శాఖలలో జరిగే అవినీతి పనులకి ఒక వేళ అవి బయటపడితే అవి సత్యేంద్ర కుమార్ చేసినట్లు అవుతుంది కానీ కేజ్రీవాల్ కాదు కానీ ముడుపులు మాత్రం క్రేజీవాల్ అకౌంట్ లో వెళ్లిపోతాయి. సత్యేంద్రకుమార్ జైన్ మనీ లాండరింగ్ కేసులో అరెస్ట్ అయ్యి ఇప్పటికీ 9 నెలలు అవుతున్నది కానీ బెయిల్ రాలేదు.

2. మనీష్ సిసోడియా: ఆర్థిక శాఖ,ఎక్సైజ్ శాఖ,ఎడ్యుకేషన్ శాఖ, టూరిజం శాఖ, పిడబ్ల్యూడి శాఖ, కార్మిక శాఖ, ప్లానింగ్ శాఖ, లాండ్ & బిల్డింగ్ శాఖ, విజిలెన్స్ శాఖ, సర్వీసెస్ శాఖ, ఆర్ట్ & కల్చర్ శాఖ, భాషా శాఖ. ఇలా మొత్తం 14 మంత్రిత్వ శాఖలు మనీష్ శిశోడియా చేతిలో పెట్టాడు.

3. మనీష్ సిసోడియా అరెస్ట్ అవగానే తన మంత్రిత్వ శాఖలకి రాజీనామ చేశాడు దానిని కేజ్రీవాల్ ఆమోదించాడు!అయితే గత 9 నెలలుగా జైల్లోనే ఉన్న సత్యేంద్రకుమార్ జైన్ కూడా రెండు రోజుల క్రితం మనీష్ సిసోడియ తో పాటు రాజీనామా చేశాడు. ఎందుకంటే మొత్తం 20 మంత్రిత్వ శాఖలు కలిపి సత్యేంద్ర మరియు మనీష్ చేతిలో ఉన్నాయి కాబట్టి చచ్చినట్లు రాజీనామా చేయాల్సి వచ్చింది.

4. గత 9 నెలలుగా సత్యేంద్ర కుమార్ జైన్ జైల్లోనే ఉన్నా ఒక మంత్రి హోదాలోనే ఉంటూ వచ్చాడు కానీ సత్యేంద్ర నిర్వహిస్తున్న శాఖల తాలూకు ఫైళ్ళ మీద సంతకాలు ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న మనీష్ సిసోడియ పెడుతున్నాడు కానీ ఆ శాఖలని తాను తీసుకునే బాధ్యతని కేజ్రీవాల్ చేయలేదు. ఎందుకని ?

5. ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసు తాలూకు ఇప్పటి వరకు ఢిల్లీ ప్రభుత్వం తరుపున 45 కోట్లు ఖర్చుపెట్టాడు కేజ్రీవాల్! ఇది ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బు కానీ మంచినీళ్ళలా ఖర్చుపెట్టేశాడు క్రేజీ వాల్ ! పిఎస్‌పి

చాలా కాన్ఫిడెంట్ గా ఉంటూ వచ్చిన మనీష్ సిసోడియ కానీ క్రేజీ వాల్ లకి ఎక్కడ తన్నింది ?

కేజ్రీవాల్ అంతిమంగా డబ్బు ముట్టినా అతను చాలా తెలివిగా తప్పించుకుంటూ తన అనుచరలని ఒక్కొక్కరినీ జైలు పాలు చేస్తున్నాడని గ్రహించిన ముగ్గురు నిందితులు కేజ్రీవాల్ కి ఎదురు తిరిగారు వాళ్ళు : అమిత్ అరోరా,సమీర్ మహేంద్రు,విజయ్ నాయర్ లు. వీళ్ళు ముగ్గురూ సిబిఐ కి బలమయిన సాక్ష్యాధారాలు ఇచ్చారు!

సౌత్ గ్రూప్ తో పాటు ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో పాల్గొన్న వాళు ) అందరూ ఒకే పద్ధతిని అనుసరించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతి వారం తమ తమ ఐ ఫోన్ లు,ఖరీదయిన యాండ్రాయిడ్ ఫోన్లు మరియు టాబ్ లు,ల్యాప్టాప్ లని పగులకొట్టి వాటిని కాల్చివేసేయాలి. మళ్ళీ కొత్త ఫోన్ల ని కొని కొత్త సిమ్ కార్డులని వేసి వాడాలి. సౌత్ గ్రూప్ తో పాటు అందరూ చివరికి మనీష్ సిసోడియ కూడా వారం కాగానే తమ తమ ఫోన్ల ని ధ్వంసం చేసి వాటిని కాల్చివేస్తూ వచ్చారు కానీ ముందు జాగ్రత్తగా క్రేజీవాల్ సంగతి తెలిసిన వారు కావడం చేత విజయ్ నాయర్,సమీర్ మహేంద్రు,అమిత్ ఆరోరాలు మాత్రం తమ ఫోన్ల ని అలానే ఉంచేసి అనుమానం రాకుండా కొత్త సిమ్ కార్డు కొత్త నంబర్ లతో లావాదేవీలు నిర్వహిస్తూ వచ్చారు.

సిబిఐ మరియు ఇడి లు ఒక్కో ఉచ్చు బిగిస్తూ రావడం చూసిన ఈ ముగ్గురూ అప్రూవర్ గా మారిపోయి సిబిఐ తో సహకరించాలని తద్వారా కొద్దిపాటి శిక్షతో బయటపడవచ్చు అని భావించారు. ఈ ముగ్గురూ తాము లిక్కర్ స్కామ్ సమయంలో వాడిన ఫోన్లని సిబిఐ కి ఇచ్చేశారు!

సిబిఐ ఆపిల్ సర్వర్స్ మరియు యాండ్రాయిడ్ సర్వర్స్ నుండి పూర్తి స్థాయి సమాచారం సేకరించడానికి సమయం పట్టింది కానీ నిరూపించతగ్గ ఆధారాలు సేకరించగలిగింది అందుకే ఆలస్యం అయ్యింది! కాబట్టి ఎవరూ తప్పించుకునే అవకాశం లేదు. So! కేజ్రీ వాల్ తో పాటు కవిత ని కూడా అరెస్ట్ చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

ప్రాథమిక సాక్ష్యాలు బలంగా ఉండడం వలనే మనీష్ సిసోడియా బెయిల్ కోసం అప్లై చేయగానే సిబిఐ న్యాయవాదులు సాక్ష్యాధారాలని న్యాయమూర్తి ముందు ఉంచారు దాంతో సిబిఐ కోర్ట్ బెయిల్ తిరస్కరించింది మనీష్ శిశోడియా కి.

సౌత్ గ్రూప్ తరుపున 200 కోట్ల రూపాయాలని తానే స్వయంగా మనీష్ సిసోడియ కి ఇచ్చానని ఈ కేసులో కీలక నిందితుడు విజయ్ నాయర్ వాంగ్మూలం ఇచ్చాడు. ఆయా తేదీలలో ఆయా కార్యాలయాల సిసి కెమెరా ఫుటేజ్ విజయ్ నాయర్ ఇచ్చిన సమాచారానికి సరి పోలి ఉంది !

విజయ్ నాయర్ ఇచ్చిన సమాచారం ప్రకారం 200 కోట్ల లో 30 కోట్లు గోవా ఎన్నికల ప్రచారానికి మరియు 50 కోట్లు గుజరాత్ ఎన్నికల ప్రచారానికి వినియోగించారు. ఇడి ఈ మొత్తం 80 కోట్లు ఎక్కడి నుండి ఎక్కడికి ఎవరికి వెళ్లాయో కనిపెట్టగలగడం ఈ కేసులో ముఖ్యమయిన విషయం. ఎందుకంటే ఇడి కేసులో కనుక అరెస్ట్ అయితే బెయిల్ దొరకడం కష్టం.

మరో ముఖ్యమయిన విషయం ఏమిటంటే విజయ్ నాయర్ అనే బ్రోకర్ ఎలాంటి రాజ్యాంగ పదవిని కలిగి లేడు ! కానీ విజయ్ నాయర్ ఢిల్లీ లో ఉండేది ఆప్ ప్రభుత్వ మంత్రి ఉండే బంగ్లా లో ! ఢిల్లీ లోని సివిల్ లైన్స్ లో ఉన్న ఆప్ ప్రభుత్వం లో ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ గా ఉన్న కైలాష్ గెహ్లాట్ కి కేటాయించిన అధికారిక బంగ్లా లో విజయ్ నాయర్ ఉంటున్నాడు. కైలాష్ గెహ్లాట్ మాత్రం తన స్వంత ఇంట్లో ఉంటున్నాడు. ఫైవ్ స్టార్ హోటళ్లతో పాటు విజయ్ నాయర్ ఉంటున్న మినిస్టర్ బంగ్లా లో ఢిల్లీ లిక్కర్ కుంభకోణానికి సంబంధించిన లావాదేవీలు జరిగాయి. మినిస్టర్ బంగ్లా కాబట్టి సెక్యూరిటీ వాళ్ళు In Out రిజిస్టర్ నిర్వహిస్తారు సిసి కేమరాలతో పాటు.

ఈ కేసులు మరో బలమయిన సాక్ష్యం ఇచ్చింది సమీర్ మహేంద్రు! సమీర్ మహేంద్రు ఇచ్చిన వాంగ్మూలంలో ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపొందించిన సమయంలో ఆ పాలసీ కి సంబంధించిన ప్రతి డాక్యుమెంట్ ఢిల్లీ మంత్రివర్గం ఆమోదించకముందే తనకి ఇచ్చారని పేర్కొన్నాడు. ఆ డాక్యుమెంట్ల మీద ఎలాంటి సంతకాలు కానీ, అధికారిక స్టాంప్ లు కానీ లేవు. నిజానికి లిక్కర్ పాలసీ కాపీలని మంత్రివర్గం ఆమోదించాక ఇవ్వవచ్చు ఎవరన్నా అడిగితే అయితే వాటి మీద అధికారిక స్టాంప్ లతో పాటు సంబంధిత అధికారుల,మంత్రి యొక్క సంతకం ఉంటుంది. ఇది బలమయిన సాక్ష్యం!

తన అనుచరులలో ముగ్గురు అప్రూవర్స్ గా మారారని మొబైల్ ఫోన్ల ని సిబిఐ కి ఇచ్చారని మనీష్ సిసోడియా అరెస్ట్ కి రెండు రోజుల ముందే కేజ్రీవాల్ కి తెలిసిపోయింది కాబట్టి మరో రెండు రోజుల్లో సిబిఐ మనీష్ సిసోడియా ని అరెస్ట్ చేస్తుందని ముందస్తు జాతకం చెప్పాడు క్రేజీ!

ఇక అసలు డ్రామా కి తెరతీశాడు మనీష్ సిసోడియ ! తనని ప్రశ్నించడానికి పిలిచి సిబిఐ అరెస్ట్ చేస్తుందని నిర్ధారణకి వచ్చాక మనీష్ ఢిల్లీ లోని రాజ్ ఘాట్ లో ఉన్న గాంధీ సమాధి దగ్గర కూర్చుని ప్రార్థన చేసే సన్నివేశం మాత్రం బాగానే రక్తి కట్టింది !పిఎస్‌పి

మనీష్ సిసోడియ ని అరెస్ట్ చేశాక ఎలాంటి ప్రదర్శనలు,నిరసనలు వ్యక్తం కాలేదు! జనాలని సమీకరించి వాళ్ళకి డబ్బులు ఇచ్చి ఆందోళన చేయించడం వృధా మరియు అనవసరంగా మనీష్ కి పబ్లిసిటీ ఇచ్చినట్లు అవుతుందని ఊరుకున్నాడు క్రేజీ !

2012 లో క్రేజీ వాల్ జార్జ్ సోరోస్ మనిషి అని అప్పట్లో వచ్చిన వదంతులు నిజంఅని తరువాతి కాలంలో ఇప్పుడూ స్పష్టంగా తెలిసిపోతున్నది!

# పెద్దపేగు క్యాన్సర్ లక్షణాలు ఇవే..!



ప్రతి ఏడాది మార్చి నెలను పెద్దపేగు క్యాన్సర్ అవగాహన నెలగా నిర్వహిస్తారు. పెద్దప్రేగు క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రాముఖ్యతను హైలైట్ చేయడానికి, పెద్దపేగు క్యాన్సర్ ప్రమాదం తగ్గించే.. ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను ప్రోత్సహించడానికి ఈ నెలను కొలొరెక్టల్ క్యాన్సర్ అవగాహన నెలగా జరుపుకుంటారు. మన జీర్ణవ్యవస్థలో చివరన ఉండే పెద్దపేగు.. కీలకమైన విధులు నిర్వహిస్తుంది. ఇది ఆహారంలోని నీటిని, పొటాషియం, కొవ్వులో కరిగే విటమిన్లను గ్రహించి శరీరానికి అందిస్తుంది. దీంతోపాటు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తుంది. దీన్ని వైద్య భాషలో కోలన్ అంటారు. పెద్ద పేగులో కనిపించే అతి పెద్ద విపత్తు క్యాన్సర్. ఈ వ్యాధితో ఏటా వేలాది మంది చనిపోతున్నారు. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ అంచనా ప్రకారం కొలొరెక్టల్ క్యాన్సర్ కేసులు 2020 నుంచి 2040 మధ్యలో 56% పెరిగే అవకాశం ఉంది. సంవత్సరానికి 3 మిలియన్లకు పైగా కొత్త కేసులు నమోదయ్యే ప్రమాదం ఉందని స్పష్టం చేసింది. 2040లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.6 మిలియన్ల మంది మరణాలుకు ఈ క్యాన్సర్ కారణం అవుతుంది. ఈ కేసులు ఎక్కువగా మానవాభివృద్ధి సూచిక ఎక్కువగా ఉన్న దేశాలలో ఉంటుందని అంచనా. అందుకే ఈ వ్యాధిపై అవగాహన పెంచుకుని.. నివారించడం చాలా మేలు.

ఈ లక్షణాలు ఉంటాయి..

పెద్ద పేగు క్యాన్సర్ ఉన్నవారికి కనిపించే ప్రధాన లక్షణం మలద్వారం నుంచి రక్తస్రావం అవుతూ ఉంటుంది. కొద్దిరోజులు విపరీతమైన మలబద్ధకంగా ఉంటుంది, మరికొన్ని రోజులు విరేచనాలు అవుతూ ఉంటాయి. మలం వదులుగా అవుతూ ఉంటుంది. పొట్ట కింది నొప్పి, పట్టేసినట్లుగా ఉండటం, గ్యాస్ వంటి సమస్యలు ఇబ్బంది పెడుతూ ఉంటాయి. పురీషనాళం నుంచి లేత ఎరుపు రక్తస్రావం, రక్తం కారణంగా మలం ముదురు రంగులో ఉంటాయి. మల విసర్జన చేస్తున్నప్పుడు నొప్పిగా అనిపించడం. బలహీనత, అలసట, అకారణంగా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మేలు. తొలి దశలో ఈ క్యాన్సర్‌ను గుర్తిస్తే.. మహమ్మారిపై విజయం సాధించే ఛాన్సెస్ ఎక్కువగా ఉంటాయి.

**వీరికి రిస్క్ ఎక్కువ..** వయస్సు మీద పడినవారికి.. పెద్ద పేగు క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటుంది.

కొందరిలో పేగుల్లో వాపు, నొప్పి, ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్, అల్సరేటివ్ కొలైటిస్, క్రోన్స్ డిసీజ్ వంటి సమస్యలు ఉన్నవారి సాధారణ వ్యక్తులతో పోలిస్తే.. ఈ క్యాన్సర్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుంది. ఇది వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్ కాదు. కానీ మీ కుటుంబంలో ఈ క్యాన్సర్ వచ్చిన వారు ఉంటే.. కొంచెం జాగ్రత్తగా ఉండి స్క్రీనింగ్ చేయించుకుంటూ ఉండాలి.

అధిక బరువు, పీచు పదార్థాలు లేని జంక్‌ఫుడ్ తినడం, అతిగా ఆల్కహాల్ తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల పెద్ద పేగు క్యాన్సర్ ప్రమాదం ఎక్కువ అవుతుంది.

డయాబెటిస్ ఉన్నవారిలోనూ పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగానే ఉంటాయి. ?

**ఇలా నివారించండి..** పెద్దపేగు క్యాన్సర్‌ను నివారించడానికి.. మన డైట్ కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మన ఆహారంలో తాజా ఆకుకూరలు, కూరగాయలు, తాజా పండ్లు తీసుకోండి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంది. ఇది క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది. నాన్‌వెజిటేరియన్స్ రెడ్ మీట్ తగ్గించి.. చికెన్, చేపలు తీసుకోవడం మంచిది.

స్మోకింగ్, ఆల్కహాల్ తాగడం పూర్తిగా మానేయాలి.

# బ్రెయిన్ ట్యూమర్‌ని గుర్తించడం ఎలా..



ప్రపంచ వ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణాల్లో బ్రెయిన్ ట్యూమర్ కూడా ఓ కారణం. మెదడులోని కణాలు నియంత్రించలేని విధంగా పెరిగినప్పుడే ఇది వస్తుంది. అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ న్యూరోలాజికల్ సర్జన్స్ ప్రకారం, 150 కి పైగా వివిధ మెదడు కణితులు ఉన్నాయి. వీటిని రెండు ప్రధాన సమూహాలుగా విభజించారు. ప్రాథమిక, మెటాస్టాటిక్ మెదడు కణితులు. వీటి గురించి పూర్తి వివరాలు ఏంటి.

**బ్రెయిన్ ట్యూమర్స్ రకాలు..** మాయో క్లినిక్ ప్రకారం కొన్ని మెదడు కణితులు ప్రమాదరకమైనవి కాదు. మరికొన్ని మాత్రం మరీ ప్రాణాంతకమైనవి. మెదడులోనే మొదలై పెరిగే కణితులను ప్రైమరీ బ్రెయిన్ ట్యూమర్స్ అంటారు. శరీరంలోని ఇతర భాగాల నుండి మెదడుకి వ్యాపించే కణితులు భిన్నంగా ఉంటాయి. వీటిని సెకండరీ బ్రెయిన్ ట్యూమర్స్ అని అంటారు.

**పరిమాణం విషయంలో..** మెదడు కణితులు చిన్న పరిమాణం నుండి పెద్ద పరిమాణంలో ఉంటాయి. కొన్ని మెదడు కణితులు చిన్నవిగా ఉన్నప్పుడు కనిపిస్తాయి. వీటిని వెంటనే గమనించొచ్చు. ఇతర కణాలను గమనించకముందే పెరుగుతాయి. మొదడు కణుతులు తక్కువగా చురుగ్గా ఉంటే వెంటనే లక్షణాలను చూపించకపోవచ్చు. లక్షణాలను గమనించక ముందే కణితి పరిమాణం పెద్దదిగా మారొచ్చు.

**లక్షణాలని చూస్తే..** కణితి స్థానాన్ని బట్టి మెదడు కణితి లక్షణాలు భిన్నంగా ఉంటాయని యూకె నేషనల్ హెల్త్ సర్వీసెస్ చెబుతోంది. కొన్ని లక్షణాలను చూస్తే..

తలనొప్పి, మూర్ఛ, అనారోగ్యం, వికారం, వాంతులు, నీరసం, మానసిక సమస్యలు, జ్ఞాపకశక్తి తగ్గడం, పక్షవాతం, చూపు, వినికిడి సమస్యలు.

**నరాల సమస్యలు..** యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాన్ ఫ్రాన్సిస్కో పరిశోధకులు చెప్పిన దాని ప్రకారం బ్రెయిన్ ట్యూమర్ ఉన్నవారు.. నరాల సమస్యల్ని ఎదుర్కొంటారు. మెదడు కణితి అనేది వారికి ప్రాణాంతకం అని చెప్పొచ్చు. బద్ధకంగా ఉండడం, గందరగోళం, కళ్ళు తిరగడం అనేవి లక్షణాలు. ఇవి ఉండి ఉండి మనిషి కోమాలోకి వెళ్తాడని నిపుణులు చెబుతున్నారు.

**ఏ వయసులో వస్తుందంటే..** 150 కంటే ఎక్కువ రకాల బ్రెయిన్ ట్యూమర్స్ ఉన్నాయి. అయినప్పటికీ, గ్లియోబ్లాస్టోమా అనేది పెద్దవారిలో అత్యంత తీవ్రమైన క్యాన్సర్. గ్లియోబ్లాస్టోమా అనేది మెదడు, వెన్నుపాములోని కణాల పెరుగుదలగా వచ్చే క్యాన్సర్ అని మాయో క్లినిక్ చెబుతుంది. ఇది త్వరగా పెరుగుతుంది. ఆరోగ్యకరమైన కణజాలంపై దాడి చేసి నాశనం చేయగలదు. నరాల కణాలకు సపోర్ట్‌ని ఇచ్చే ఆస్ట్రోసైట్స్ అనే కణాల నుండి గ్లియోబ్లాస్టోమా ఏర్పడుతుంది. ఇది ఏ వయసులోనైనా వస్తుందని హెల్త్ బాడీ చెబుతోంది.

**డాక్టర్‌ని ఎప్పుడు కలవాలి..** మీరు మెదడులో కణితిని అనుమానిస్తే, ఏదైనా నాడీ సంబంధిత మార్పులను గమనిస్తే ముందుగా డాక్టర్‌తో పరీక్షించుకోవాలి. న్యూరోలాజికల్ టెస్ట్, హెడ్ సిటి స్కాన్, మెదడు ఎమ్ఆర్ఐ, మెదడు పీఈటీ స్కాన్, బయాప్సీ వంటివి బ్రెయిన్ ట్యూమర్‌ని గుర్తించే మార్గాలు. మెదడు కణుతులు, క్యాన్సర్ వ్యాప్తి చెందే అవకాశం లేనందున, ఇతర క్యాన్సర్ల మాదిరిగా వాటికి స్టేజెస్ లేవు. దీనికి వెంటనే ట్రీట్‌మెంట్ అవసరం.

# వ్యాయామం చేయడానికి ఇదే బెస్ట్ టైమ్ అంటున్న పరిశోధనలు



ప్రస్తుతం మారుతన్న జీవనశైలి కారణంగా కష్టపడి పనిచేసేవారి సంఖ్య బాగా తగ్గిపోయింది. నేటితో పోల్చితే గతంలో మన పూర్వీకులు బాగా కష్టపడి శరీరానికి శ్రమ కల్పించే వారు. అలాంటి జీవన విదానంలో ఎవ్వరూ ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడేవారు కాదు. కానీ ఈ యాంత్రిక జీవన విధానంలో ప్రతిదీ మిషన్లే చేసిపెడుతుంటే, ఇక చేతికి పనులు ఎక్కడ?ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రమం తప్పకుండా వ్యాయామం అవసరం.

వృద్ధాప్యంలో ఆరోగ్యంగా ఉండాలన్నదే అందరి కోరిక. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే అందుకు ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు మనకు తెలియకుండానే బరువు పెరగడం వంటి అనేక సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, బరువు తగ్గడానికి మరియు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చాలా మంది ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం శారీరక శిక్షణలో నిమగ్నమై ఉండటం మనం చూడవచ్చు. యువకులు కూడా బరువు పెరగడం మరియు పొట్ట కొవ్వు వంటి శారీరక సవాళ్లను ఎదుర్కొంటున్నారు, కాబట్టి చాలా మంది ఉదయం మరియు సాయంత్రం పార్కులు మరియు బీచ్‌లలో వ్యాయామం చేస్తూ కనిపిస్తుంటారు

అయితే ఆరోగ్యంగా ఉండాలంటే మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారం, ద్రవాలుతీసుకోవడం, వ్యాయామం చేయడం వంటి అలవాట్లను మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ వ్యాయామాన్ని మార్చడానికి, రొటీన్ ఏమిటి లేదా ఏ సమయంలో వ్యాయామం చేయాలి అనే ప్రశ్న తరచుగా తలెత్తుతుంది. దీనిపై చాలా చర్చలు జరుగుతున్నా సరైన సమాధానం మాత్రం లేదు. అయితే ఏ సమయంలో వ్యాయామం చేయడం ఆరోగ్యానికి మేలు చేస్తుందో తాజా అధ్యయనంలో వెల్లడైంది.

అధ్యయనం గత సంవత్సరంలో ఒక అధ్యయనంలో, ఉదయాన్నే వ్యాయామం చేసే మహిళలు బొడ్డు కొవ్వును తగ్గించడంతో పాటు వారి రక్తపోటు కూడా తగ్గుతుంది. కానీ ఒక కొత్త పరిశోధన ద్వారా మరో కొత్త విషయం కనుగొనబడినది. ఈ పరిశోధన గురించి నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురించబడింది. ఉదయం లేదా సాయంత్రం వ్యాయామం చేయడంతో పోలిస్తే, మధ్యాహ్నం వ్యాయామం చేయడం ద్వారా అకాల మరణాలు మరియు అకస్మిక ప్రమాదం తగ్గుతుందని తేలింది.

92 వేల మందిపై పరిశోధన పరిశోధన UK బయోమెడికల్ డేటాబేస్‌లోని 92,000 మంది వ్యక్తుల ఆరోగ్యం మరియు జనాభా డేటాను అంచనా వేసింది, ఇది సుమారు 500,000 UK నివాసితుల కోసం ఆరోగ్య డేటాను కలెక్ట్ చేయబడినది. ఉదయం మరియు సాయంత్రం కాకుండా మధ్యాహ్నం వ్యాయామం చేయడం వల్ల అకాల మరణం నుండి రక్షణ పొందవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ అధ్యయన ఫలితాలు నేచర్ జర్నల్‌లో ప్రచురించబడ్డాయి.

పరిశోధనలో పాల్గొన్నవారికి యాక్సిలరోమీటర్లు పరిశోధనలో పాల్గొన్నవారికి యాక్సిలరోమీటర్లు ఇవ్వబడ్డాయి, ఇది ఏడు రోజుల వ్యవధిలో వ్యక్తి ఎంత తరచుగా మరియు ఏ తీవ్రతతో వ్యాయామం చేశాడో కొలుస్తుంది. ఈసారి శాస్త్రవేత్తల బృందం చాలా సంవత్సరాల తర్వాత సహ భాగస్వాముల మరణ రికార్డులను చూసింది. సుమారు 3,000 మంది పార్టిసిపెంట్లు మరణించారని, అందులో సుమారు 1,000 మంది గుండె జబ్బులతో మరియు 1,800 మంది క్యాన్సర్‌తో మరణించారని కనుగొనబడింది.

మధ్యాహ్నం వ్యాయామం మరియు దీర్ఘాయువు మధ్య మంచి సంబంధం ఉంది ఆశ్చర్యకరంగా, చాలా సమయం మితమైన లేదా తీవ్రమైన శారీరక శ్రమ చేసే పురుషులు మరియు మహిళలు (ఉదా. చురుకైన నడక) అరుదుగా వ్యాయామం చేసే వారి కంటే ఎక్కువసేపు మెలకువగా ఉంటారు. అలాగే, మధ్యాహ్నం వ్యాయామం మరియు దీర్ఘాయువు మధ్య మంచి సంబంధం ఉంది.

గుండెపోటు వచ్చే అవకాశం తక్కువ ఏ సమయంలో ఎక్కువ శారీరక వ్యాయామం చేస్తున్నారు.. యాక్సిలరోమీటర్ల ద్వారా ఎలా చేస్తున్నారు. ఇందులో అనేక ఆశ్చర్యకరమైన పరిశోధన ఫలితాలు వెల్లడయ్యాయి. అంటే, చురుకైన నడక వంటి శారీరక శ్రమలో నిమగ్నమైన వ్యక్తులు అరుదుగా వ్యాయామం చేసే వారి కంటే ఎక్కువ ఆయుర్దాయం కలిగి ఉన్నారని కనుగొనబడింది. అదే సమయంలో, మధ్యాహ్నం సమయంలో వ్యాయామం చేసే వారి ఆయుర్దాయం కొంచెం ఎక్కువగా ఉందని అధ్యయనంలో పాల్గొన్న బృందం నివేదించింది. అదే సమయంలో మిగతా సమయాలతో పోలిస్తే మధ్యాహ్న సమయంలో గుండెపోటు రావడం తక్కువని చెప్పిన ఈ రెండూ యాదృచ్ఛికంగా కలిసొస్తాయని సూచించారు.

# హోలీ కలర్స్ వల్ల జుట్టు, చర్మం పాడవుతాయి, జాగ్రత్త! ఇలా ముందస్తు చిట్కాలను పాటించండి



చాలా మంది ప్రజలు హోలీ పండుగ ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తుంటారు. ఎందుకంటే దేశమంతటా జరుపుకునే పండుగ హోలీ. ఈపండుగ గురించి చాలా ఉత్సాహంగా కనిపిస్తారు.హోలీ పండుగ అంటే చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ఇష్టపడతారు. మరోవైపు, రంగులు లేకుండా, హోలీ సరదా అసంపూర్ణంగా కనిపిస్తుంది. అయితే మార్కెట్లో లభించే రంగులతో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇటీవలి కాలంలో హోలీ పండుగకు వాడే రంగుల్లో పెద్ద మొత్తంలో రసాయనాలు కలుపుతున్నారు. ఇది లెడ్ ఆక్సైడ్, మెర్క్యూరీ సల్ఫేట్ మరియు కాపర్ సల్ఫేట్ వంటి కొన్ని విషపూరిత మూలకాలను కూడా కలిగి ఉంటుంది. ఇది కళ్ళు, చర్మం మరియు ఊపిరితిత్తులకు హాని కలిగిస్తుంది.

ఈ రంగులు వాడకం వల్ల కూడా అనేక చర్మ సమస్యలు వస్తాయి. ఇలాంటి పరిస్థితిలో, మీరు హోలీ రోజున రసాయన ఆధారిత రంగుల నుండి మీ చర్మాన్ని రక్షించుకోవాలనుకుంటే, కొన్ని సాధారణ విషయాలపై శ్రద్ధ చూపడం ద్వారా, మీరు మీ చర్మం యొక్క మెరుపును కాపాడుకోవచ్చు. హోలీ యొక్క సింథటిక్ రంగులలో ఉండే రసాయనాలు చర్మంపై అలెర్జీలు, చికాకు, దురద మరియు ఇన్ఫెక్షన్ వంటి సమస్యలను కలిగిస్తాయి. కొన్ని హోలీ చర్మ సంరక్షణ చిట్కాలను అనుసరించడం ద్వారా, మీరు మీ చర్మంతో పాటు జుట్టును కూడా కాపాడుకోవచ్చు.

చర్మానికి నూనె రాసుకోండి: హోలీలో పాల్గొనే ముందు మీ చర్మానికి నూనెతో మసాజ్ చేయండి . ఇలా చేస్తే చర్మంలో రసాయనాలు చేరకుండా నివారించవచ్చు. రంగుల్లో ఆడిపాడేందుకు ఒక గంట ముందు చర్మానికి కొబ్బరి నూనె రాయండి. అలాగే జుట్టుకు ఆవాల నూనె రాయండి.

సన్ స్క్రీన్ అప్లై చేయండి: ఎండలో హోలీ ఆడేటప్పుడు మీ చర్మం సన్ టాన్ కు గురి కాకుండా ఉండాలంటే సన్ బర్న్ ను నివారించడానికి సన్ స్క్రీన్ రాయండి . అందుకో సం %ంజూట% 25 సన్ స్క్రీన్ ను ఉపయోగించండి.

గోళ్లకు నెయిల్ పాలిష్ వేయండి: హోలీ రంగులు గోళ్ళకు కూడా హాని కలిగిస్తాయి. హోలీలో పాల్గొనే ముందు గోళ్ళకు డార్క్ కలర్ నెయిల్ పాలిష్ ను వేసుకోండి. నెయిల్ పాలిష్ ను డబుల్ కోట్ వేయడం ద్వారా గోళ్ళకు రంగులు అంటుకోకుండా రక్షించుకోవచ్చు.

సన్ గ్లాసెస్ పట్టుకెళ్ళండి: కళ్ళల్లో హోలీ రంగులు పడకుండా సన్ గ్లాసెస్ ధరించండి . దీని వల్ల మీకు కళ్ళు దురద , మంట మరియు అలెర్జీలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఒకవేళ కళ్ళలో రంగులు పడితే చల్లటి నీటితో కళ్ళను కడగాలి.

జుట్టుకు కండీషన జుట్టుకు కండీషనర్ లేదా హెయిర్ సీరమ్‌పై ప్రత్యక్షంగా వర్తించండి. ఇది ఎండ ప్రభావం నుండి జుట్టును కాపాడుతుంది మరియు రంగు కారణంగా జుట్టు పొడిబారకుండా చేస్తుంది. సన్‌స్క్రీన్‌తో కూడిన హెయిర్ క్రీమ్‌లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. క్రీమ్‌ను కొద్దిగా తీసుకుని అరచేతులకు రాసుకుని జుట్టుకు ఇలా మసాజ్ చేయాలి. స్వచ్ఛమైన కొబ్బరి నూనెను జుట్టుకు పట్టించి మసాజ్ చేయవచ్చు.

హెర్బల్ షాంపూ జుట్టును కడుక్కునేటప్పుడు, జుట్టు నుండి రంగు మరియు ఇతర పదార్థాలను బయటకు తీయడానికి ముందుగా నీటిని పుష్కలంగా ఉపయోగించండి. హెర్బల్ షాంపూ ఉపయోగించండి. స్కాల్ప్ ను సున్నితంగా మసాజ్ చేసి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి.

బీరులో కొంచెం నిమ్మరసం చివరగా బీర్ ఉపయోగించి జుట్టును కడగవచ్చు. ఇది జుట్టును మృదువుగా మరియు కండిషన్ చేస్తుంది. బీరులో కొంచెం నిమ్మరసం కలపండి. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత మీ జుట్టుకు అప్లై చేయండి. కొన్ని నిముషాల పాటు అలాగే ఉంచి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి.

యాంటీసెప్టిక్ దగ్గర ఉంచుకోండి. యాంటీసెప్టిక్ దగ్గర ఉంచుకోండి. హోలీ పండుగలో ఆడేటప్పుడు గాయాలు కాకుండా చూసుకోండి. ఒకవేళ గాయాలు అయితే, అటువంటి పరిస్థితిలో వెంటనే గాయం మీద ఐస్ ముక్కతో రుద్దండి. రక్తస్రావం ఆగిపోయిన తర్వాత యాంటీసెప్టిక్ క్రీమ్ ను రాయండి.

# పుచ్చకాయ తినడం వల్ల ఇన్ని లాభాలు



ఎండా కాలం వచ్చేసింది. వేసవిలో మన శరీరం ఎక్కువగా డీహైడ్రేషన్ కు గురవుతుంది. ఈ సమస్య నుంచి బయటపడేందుకు ఎక్కువగా పుచ్చకాయ తినమని నిపుణులు సలహా ఇస్తూ ఉంటారు. ఎందుకంటే పుచ్చకాయలో వాటర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది మన బాడీని డీహైడ్రేట్ అవ్వకుండా చేస్తుంది. పుచ్చకాయలో విటమిన్లు, పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎన్నో రకాల వ్యాధుల రాకుండా అడ్డుకుంటుంది. పుచ్చకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఓసారి తెలుసుకుందాం.

**పుచ్చకాయ ప్రయోజనాలు:**

పుచ్చకాయ తినడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురికాకుండా ఉంటుంది.

వాటర్ మిలాన్ ను తీసుకోవడం వల్ల బరువు కూడా తగ్గుతారు.

పుచ్చకాయలో వాటర్ కంటెంట్ తోపాటు పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. దీన్ని తిన్న వెంటనే కడుపు నిండినట్లు అనిపిస్తుంది, తర్వాత ఆకలి వేయదు.

ఇది జీర్ణక్రియను మెరుగు పరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

మూత్రపిండాలను ఆరోగ్యం ఉంచడంలో ఇది ఎంతో సహాయపడుతుంది.

కండరాల నొప్పిని తగ్గిస్తుంది, బీపీని కంట్రోల్ లో ఉంచుతుంది.

చర్మానికి నిగారింపు ఇవ్వడంలో పుచ్చకాయ అద్భుతంగా పనిచేస్తుంది.

# ఈ పదార్థాలు తీసుకుంటే ఆకలికి చెక్, 40 రోజుల్లో స్థూలకాయం మాయం



ఇటీవలి కాలంలో స్థూలకాయం లేదా అధిక బరువు అనేది పెను సమస్యగా మారింది. స్థూలకాయం పరోక్షంగా డయాబెటిస్, గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ వంటి ప్రమాదకర వ్యాధులకు దారితీస్తోంది. అందుకే ఆహారపు అలవాట్లతో ఈ సమస్యకు చెక్ పెట్టాల్సి ఉంటుంది.

స్థూలకాయం తగ్గించేందుకు చాలామంది వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు వ్యాయామం లేదా డైటింగ్ చేస్తుంటారు ఎన్ని చేసినా సరైన ఫలితాలు కన్పించవు. దీనికి కారణం తరచూ ఆకలి వేయడమే. ఎప్పుడైతే ఆకలేస్తుందో ఏదో ఒకటి తినడం అలవాటుగా మారి..స్థూలకాయం సమస్య తలెత్తుతుంది. అధిక బరువుకు చెక్ పెట్టడం అసాధ్యమౌతుంది. బరువు నియంత్రణలో ఉంటేనే వివిధ రకాల వ్యాధులు దూరమౌతాయి. అందుకే మనం తీసుకునే ఆహార పదార్థాలు ఆకలిని కట్టడి చేసేవిగా ఉండాలి.

**అధిక బరువుకు చెక్ చెప్పే పదార్థాలు:** ఓట్స్ తినడం ఆరోగ్యానికి చాలా చాలా మంచిది. రోజూ ఓట్స్ తినడం వల్ల చాలా సేపటి వరకూ ఆకలనేది వేయదు. ఫలితంగా బరువు చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. ఓట్స్ అనేవి శరీరంలో సంతృప్తి హార్మోన్‌ను పెంచి కడుపు ఖాళీ చేసే ప్రక్రియను మందగింపజేస్తుంది. ఫలితంగా ఆకలి ఎక్కువగా ఉండదు. ఓవర్ ఈటింగ్ తగ్గుతుంది.

**బాదం:** రోజూ ఉదయం నానబెట్టిన బాదం తినడం వల్ల ప్రీ వర్కవుట్ మీల్ లభించేసినట్టే. ఇవి తినడం వల్ల చాలా సేపటి వరకూ ఆకలేయదు. బాదం తినడం వల్ల శరీరానికి కావల్సిన ప్రోటీన్లు, మోనో శాచ్యురేటెడ్ ఫ్యాట్ భారీగా లభిస్తాయి. గుండె ఆరోగ్యానికి చాలా మంంచిది. అందుకే రోజూ కాకపోయినా తరచూ తింటుంటే ఆరోగ్యం ఉంటుంది.

**కాఫీ:** కాఫీ అనేది సుదీర్ఘ సమయం వరకూడ ఎపటైట్ ప్రక్రియను నిలుపుతుంది. అందుకే కాఫీ మీ డైట్‌లో భాగం చేసుకోవాలి. ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉండాలంటే రోజుకు 3-4 సార్లు కాఫీ తాగాలి. ఇలా క్రమం తప్పకుండా ఈ మూడు పదార్థాలను డైట్‌లో భాగంగా చేసుకుంటే కేవలం 40 రోజుల్లోనే అధిక బరువుకు చెక్ పెట్టవచ్చు.

# నేత్రపర్వంగా ఉపమాక వెంకన్న కల్యాణోత్సవం

ఆనాడు.. దేవాదిదేవుని పెళ్లి వేడుక ఎలా జరిగిందో ఎవరికీ తెలియదు. చదవడమే తప్ప చూసిన వా రే కలియుగంలో లేరు. కానీ కళ్లముందరే ఆ సర్వాంతర్యామి వివాహ వేడుకలను చూస్తే, అవును అలనాడు కూడా ఇలా గే జరిగివుంటుంది కదా ? అంటూ ఉపమాక వెంకన్న భక్తులు మురిసిపోయేలా ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణోత్స వం అంగరంగవైభవంగా జరిగిందిలి. శుక్రవారం అర్ధరాత్రి 1-30 గంటల నుంచి శనివారం తెల్లవారుజామున 4 గంటల వరకూ ఉపమాక క్షేత్రంలో వేలాది మంది భక్తుల సమక్షంలో కలియుగదైవం వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, వేదపండితులు సంకర్షణపల్లి కృష్ణ రామాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, నర్సింహాచార్యులు, సత్యనారాయణాచార్యులు తదితరులు పాంచరాత్ర ఆగమశాస్త్ర ం ప్రకారం గరుడాలచవాసుని కల్యాణాన్ని జరిపించారు..

ఆలయ ప్రధాన రాజగోపురం పక్కన ప్రత్యేకంగా నిర్మించిన కల్యాణవేదికపై శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని పట్టుపీతాంబరాలు, స్వర్ణాభరణాలు, బంగారు కిరీటాలతో వధూ వరులుగా అర్చకులు అలంకరించారు. ఆలయ



అర్చకుల బృందం నిర్వహించిన శ్రీనివాసుడి కల్యాణం ఆద్యంతం భక్తులను ఆకట్టుకుంది.

కల్యాణ ఘట్టంలోని పలు తంతులు ఎందుకు నిర్వహించాలో అర్చకస్వాములు భక్తులకు వివరించారు. కలియుగ వెంకటేశ్వరుడు భూలోకాన్ని రక్షించినందుకుగానూ భూదేవిని, శ్రీదేవిని తనలో నిలుపుకున్నందుకు గానూ వివాహమాడారని, కాని అక్కడ అమ్మవారిద్దరినీ అలమేర్మంగా స్వరూపంగానే భక్తులు భావించాలని అర్చకులు చెప్పారు. విష్వక్సేన ఆరాధన, యజ్ఞోపవీత ధారణ, జీలకర్ర, బెల్లం, మంగళ సూత్రధారణ, తలంబ్రాల బియ్యం, వంటి ఘట్టాల గురించి వర్ణించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కల్యాణాన్ని తిలకించేందుకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. విశాల మైన కల్యాణవేదిక నిర్వహించడంతో వేలాది మంది భక్తులు స్వామి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. స్వామివారికి పలు సందర్భాల్లో అర్చకులు



హారతులిచ్చినప్పుడు భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గోవిందనామస్మరణతో ఆలయం మార్మోగిపోయింది.

**నేత్రపర్వంగా రథోత్సవం:** కల్యాణోత్సవానికి ముందు ఉపమాక క్షేత్రంలో రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. రాత్రి 11-30 గంటల నుంచి 12-30 గంటల వరకూ మాడవీధుల్లో కల్యాణ వెంకటేశ్వరుడు ఉభయదేవేరులతో కలిసి మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు విశేషమైన దర్శనమిచ్చారు. రథాన్ని పూలమాలలతో అలంకరించారు. భక్తులు గోవిందనామస్మరణతో రథాన్ని లాగారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీలు ప్రవీణ్ కుమార్, సుభద్రమ్మ, సీఐలు నారాయణరావు, గణేశ్, నక్కపల్లి ఎస్ఐ శిరీష నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER DISPUTE REDRESSAL COMMISSIOIN-I AT VISAKHAPATNAM

C.C.No.221/2020

Between:

Dhananjay Kumar .. Complainant

And:

M/s Lakshmi Nivas Infra Projects and 2 others ..Opposite Parties.

To, R-3)

M/s Rama Krishna Housing Projects Pvt Limited rep by its Managing Director P.V. Anjani Kumar its site office at House No.3, Survey No.334, E Bonangi Villagae Parawada (M), Visakhapatnam-531021.

**NOTICE**

Please take notice that the above named complainant filed above case for recovery of amount which is posted to 16-03-2023.

Therefore please take notice that you are hereby requested to appear before the above court at 10:30AM either in person or through an advocate failing which the matter will be decided as ex-parte.

A.V.C.N.NAGESWARA RAO
A.PADMAVANDITHA
ADVOCATE FOR COMPLAINANT

VISAKHAPATNAM
Date: 04-03-2023

## ప్రపంచ వినికిడి దినోత్సవ సందర్భంగా వినికిడి యంత్రాలు పంపిణి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో మెడివాడ హైస్కూల్ లో ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం. జయలక్ష్మి చేతులు మీదుగా ఈరోజు వినికిడి యంత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా పాఠశాల లో రెండు రోజులు గా విద్యార్థులకు పాటలు, వ్యాస రచన, డ్రాయింగ్, తదితర పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.అలాగే దివ్యంగ విద్యార్థిని, విద్యార్థుల లకు ఎస్కార్ట్, ట్రాన్స్పోర్ట్ అలావెన్స్, హెూం బెస్ట్ అలవెన్స్, గర్ల్స్ స్టయిఫండ్ లను ప్రభుత్వం విడుదల చేసిందని వారి బ్యాంకు ఖాతాలో జమ చేశామన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు అప్పలనాయుడు,జయప్రద,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సహకరించాలి!



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విద్యావేత్త ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు విజయానికి . సహకరించాలని పరవాడ సర్వజ్ఞ స్కూల్ ప్రిన్సిపాల్ బొడ్డు నర్సింగరావు మరియు టీచర్స్ ను శుక్రవారం మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న కలిసి. ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పైల సన్యాసిరావు, మండల యువత అధ్యక్షులు పైల చిన్నఅక్కు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా ఎదురుసన్నాహెూత్సవం



ఉపమాక వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో భాగంగా కీలకమైన ఘట్టం ఎదురు సన్నాహ మహెూత్సవం శుక్రవారం రాత్రి 11 గంటలకు ఘనంగా జరిగింది. ఆలయ సంప్రదాయాల ప్రకారం వరుడిగా బంగారు ఆభరణాలతో అలంకారభూషితుడైన స్వామివారు ఇత్తడి గరుడవాహనంపై పెద్దవీధిలో ఊరేగుతూ రాగా, ఇత్తడి శేషతల్పంపై ఉభయదేవేరులు సిగ్గులొలుకుతూ చిన్నవీధిలో ఊరేగారు. ఈ రెండు వాహనాలపై వున్న స్వామివారు, అమ్మవారిని ఉపమాక సింహాద్రాచార్యులు ఇంటి వద్ద ఎదురెదురుగా వుంచారు. ఈ సందర్భంగా అమ్మవారు, స్వామివార్ల పెండ్లి చూపులు, వారి గుణగణాలు, వారి కుటుంబ నేపథ్యం, తదితర అంశాలను ప్రముఖ వేదపండితురాలు డాక్టర్ గాయత్రీ దేవి అద్భుతంగా వర్ణించారు. సంస్కృత శ్లోకాలతో పాటు, అందరికీ అర్థమయ్యేరీతిలో ఎదురు సన్నాహమహెూత్సవం. విశిష్టత గురించి ఆమె వివరించారు. మధ్యలో ఆమె చెప్పిన ఛలోక్తులు, సందర్భానుసారం చెప్పిన వివాహ వేడుక ముచ్చట్లు భక్తులను ఎంతగానో మురిపించాయి. ఇందుకు సంబంధించి ఉపమాక సింహాద్రాచార్యుల కుటుంబీకులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో ఆలయ అర్చకులు, పోలీస్ అధికారులు, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## హైస్కూల్ సందర్శించిన జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో గల తోటకూర పాలెం హైస్కూల్ ని,సాయినగర్,మరుపాక మోడల్ స్కూల్ లను జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆకస్మికంగా సందర్శించారు.ఎనిమిదో తరగతి విద్యార్థుల కు ప్రభుత్వం ఇచ్చిన టాబ్ లో పాఠ్యంశాలు వారీగా వీడియోలు వీక్షణ తదితర వాటిపై పరిశీంచారు.తోటకూర పాలెం హైస్కూల్ లో ఒక విద్యార్థి దగ్గరకి వెళ్లి టాబ్ ఓపెన్ చేసి బైజుస్ పాఠ్య%శ%శాలు వీడియోలు చూభించమన్నారు. అలాగే ఏ సబ్జెక్ట్ వీడియోస్ చుస్తున్నావ్, ఏ సబ్జెక్ట్ మీద ఆసక్తి ఉంది. ఈ వీడియోస్ ద్వారా ఏమి తెలుసుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు.రెండు తరగతిలు విద్యార్థులు కింద కూర్చొని చదువు కోవటం చూసి స్కూల్ హెచ్ ఎం రామారావు ని ప్రశ్నించగా లాంగ్ బెంచ్ కొరత వల్ల పిల్లలు ని నేలపై కూర్చోపెడుతున్నామని కలెక్టర్ కీ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతు ఎవరిని కింద కూర్చో పెట్టవద్దని మిగిలిన హైస్కూల్ లో అదనం గా ఉన్న బెంచ్ లు తీసుకొచ్చి వేయాలని ఆదేశించారు. హేచ్ ఎం వెంటనే రావికమతం హైస్కూల్ నుండి బెంచ్ లు తీసుకెళ్లి వేయించడం జరిగింది.తరువాత సాయినగర్ మరుపాక ఏపీ మోడల్ సందర్శించి అక్కడ కూడా బైజూస్ క్లాస్, టాబ్ లు వినియోగం పై విద్యార్థుల ని అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజనం అమలు తీరు పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ ,రావికమతం తహసీల్దార్ మహేశ్వరావు, ఆర్ ఐ సతీష్, ఆయా పాఠశాల హేచ్ ఏం లు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకై నిరసన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివియంసి గాంధీ విగ్రహం వద్ద స్టీల్‌ప్లాంట్ మరియు ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకానికి వ్యతిరేకంగా నిరసన దీక్షలు ప్రారంభించి నేటికి 700 రోజులు అయ్యింది. ఈ రోజు కళ్ళకు నల్ల రిబ్బన్ పెట్టుకొని మోడీ ప్రభుత్వానికి నిరసన తెలియజేసారు. ఈ ప్రభుత్వం దుతరాష్ట్రుని పాలనలా వుందని వక్తలు విమర్శించారు.

ఈ నిరసన దీక్షలో పాల్గొన్న కార్యకర్తలను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టీల్‌ప్లాంట్ జెఎసి ఛైర్మన్ సిహెచ్.నరసింగరావు, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ ప్రసంగించారు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్ముతామని చెప్పి 700రోజుల్కైన మోడీ ప్రభుత్వం ఒక్క శాతం కూడా అమ్మలేకపోయింది. దీనికి ప్రధాన కారణం ఈ శిబిరాన్ని నిర్వహిస్తునటువంటి అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు, నిర్వహకులు, కార్మికులు, ప్రజలు ముఖ్య భూమిక పోషించి పోరాడుతున్నారు. రాబోయే కాలంలో కూడా ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళాలని విజ్ఞప్తి చేసారు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ అమ్మలేక ప్లాంట్ ఉత్పత్తులను తగ్గించి నష్టాల్లో చూపించాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నది. అత్యంత సాంకేతిక నైపుణ్యం కల్గినటువంటి మూడో బ్లాస్టఫర్నస్ ఉత్పత్తిని ఆపేసారు. అలాగే రొలింగ్ మిల్ కూడా స్థంబింపచేసి నష్టాలోనికి నెట్టివేస్తున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ దేశంలో అత్యధిక ఆధునిక పరిశ్రమ. ఈ పరిశ్రమకి గనులు ఇవ్వలేదు. దేశంలో వున్న ప్రైవేటు సంస్థలకు టాటా లాంటి పరిశ్రమలకు గనులు ఇచ్చారు. దుర్గాపుర్, రూర్కెలా వంటి ప్రభుత్వరంగ సంస్థలకు గనులు ఇచ్చారు. కేంద్ర పక్షపాత వైఖరితో ఉన్నది.

నిన్న నితిన్‌గడ్కరి కేంద్రమంత్రి స్టీల్‌ప్లాంట్‌కి వచ్చి చూడాలని ప్రయత్నం చేసారు. కార్మికులు ప్రతిఘటనతో రోడ్డు మార్గం ద్వారా రాకుండా నేవీ హెలీకాప్టర్‌తో స్టీల్ పరిశ్రమలోకి వెళ్ళాలని చూసారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ కార్మిక నాయకులను, కార్మికులను మొత్తం 32మందిని అరెస్టు చేసారు.

దేశంలో అనేక ప్రభుత్వరంగ సంస్థలు డిజ్ఇన్‌వెస్ట్‌మెంట్ జరిగాయి. గానీ విశాఖ స్టీల్‌ప్లాంట్ ఒక్క శాతంకూడా డిజ్ఇన్‌వెస్ట్‌మెంట్ చేయకలేకపోయింది. రాబోయో కాలంలో బిజెపి ప్రభుత్వం మోడీ తప్పకుండా స్టీల్‌ప్లాంట్ డిజ్ఇన్‌వెస్ట్‌మెంట్ చేయనని ప్రకటన చేయవలసిన పరిస్థితి తొందలోనే వస్తుంది. అంతవరకు మన పోరాటం జరుగుతునే వుంటుంది.

ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, ఐఎన్‌టియుసి మంత్రిరాజశేఖర్ హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు అప్పారావు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, ఎఐటియుసి నాయకులు మన్మధరావు, సిఎఫ్‌టియు నాయకురాలు లక్ష్మి, ఐఎఫ్‌టియు నాయకులు మల్లన్న, మున్సిపల్ యూనియన్ నాయకులు పి. వెంకటరెడ్డి ఊరుకూటి రాజు, నూకరాజు, ఐఎన్‌టియుసి జెఎసి నాయకులు కె.నాగభూషణరావు, ఎఐటియుసి నాయకులు రెహ్మాన్, పబ్లిక్‌సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు మరియు కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 125వ రోజు అన్న క్యాంటీన్

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 125వ రోజు నరసాయపాలెంకి చెందిన మానం మనోజ్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో ఈ రోజు దాదాపు 320 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది.



పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## 7న గ్రామ దేవతల పండుగలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం పరవాడ, తానం, దేశపాత్రునిపాలెం, జాజులువానిపాలెం, ముత్యాలమ్మ పాలెం, నాయుడుపాలెం గ్రామ దేవతల పండుగలను ఈ నెల 5 6 7 తేదీల్లో నిర్వహిస్తున్నారు. పరవాడ శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి పండగకు గ్రామమంతా విద్యుత్ అలంకరణ చేపట్టి, ఆలయాన్ని సుందరవందంగా తీర్చిదిద్దారు. ఆది, సోమ, మంగళవారం లో పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయ వద్ద భక్తులు సౌకర్యార్థం బారికెడ్ల ను ఏర్పాటు చేస్తున్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు సహకరించాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలుపుకు అందరూ సహకరించాలని పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వి చిన్న శనివారం స్థానిక సుమేధ స్కూల్లో ఉపాధ్యాయుల్ని కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పైలా రథాల సన్యాసిరావు, మాజీ సర్పంచ్ బొండా తాతారావు, గొర్లి శ్రీనువాస్ గండి మహేష్ బండారు వీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సీత రాముల వారి ఆలయ వార్షికోత్సవం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో కోమిర గ్రామం లో వెంచేసి ఉన్న శ్రీ సీత సమేత రాముల వారి ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. అలాగే తీర్థ మహెూత్సవం నిర్వహించారు.ప్రతియేట మార్చ్ 3తారీకు రోజు ఈ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు అరవెల్లి వెంకట గోపాల చార్యులు తెలిపారు. ఈ సందర్బంగా గ్రామం లో సామూహిక పూజలు ఏర్పాటు చేశారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎం.ఎల్.సి మాధవ్ సతీమణి మాధురి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక కుంచమాంబ కోలనీ ప్రాంతంలో ఎన్నిక ఇంచార్జ్ కృష్ణంరాజు ఆద్వర్యంలో ఓటర్లను కలసి ప్రచారం చేసిన ఎమ్.ఎల్.సి పీవీఎన్ మాధవ్ సతీమణి మాధురి. ఆమె మాట్లాడుతూ మాధవ్ గారికి మరొక అవకాశం కల్పిస్తే ఉత్తరాంధ్రాలో వున్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. కేంధ్ర ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల అభివృద్ధి కేవలం బీజేపి అభ్యర్థి పీవీఎన్ మాదవ్ వలనే సాధ్యమని అన్నారు. అనంతరం నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన శ్రామిక నగర్ ఎన్నిక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గూటూరు శంకరరావు రోహిణి పావని లక్ష్మీప్రసన్న రాజేశ్వరి పద్మజ అడపా.శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# 5న మహిళాదినోత్సవ వేడుకతో క్యాప్స్ ఆవిర్భావం


భారతి మండా


డా. దేదీప్య రాంభక్త


డా. మోనీషా దేవి


డా. కిరణ్మయి బోనాల


గీతా మాలిక్


కె. నిఖిత శ్రీవల్లి


రూపా కిరణ్


ఉమా మహేశ్వరి


రంగమణి ఓలేటి


తెన్నేటి లక్ష్మీ కామేశ్వరి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఒక ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు బృహత్తర బాధ్యత భుజానికెత్తుకున్నారు. కల్చర్ అండ్ ఆర్ట్స్ ప్రమోషన్ సొసైటీ (క్యాప్స్) సంస్థ నెలకొల్పి భారతీయ సంస్కృతి, కళారూపాల పరిరక్షణకు నడుంకట్టారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సంప్రదాయ నృత్య/నాట్య/సంగీత రంగాలలో అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన మహిళలను సత్కరించనున్నారు. ఐదో తేదీ ఆదివారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో సంస్థ ఆవిర్భావ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నృత్య, సంగీత రంగాలలో 14మంది మేటి మహిళామణులను చేసి నాట్య శక్తి, స్వరశక్తి సమ్మాన్ పురస్కారాలతో సత్కరించనున్నారు. లీడర్ పత్రిక సంపాదకులు వి.వి. రమణ మూర్తి అవార్డు కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. న్యూ ఢిల్లీకి చెందిన ప్రఖ్యాత ఒడిస్సీ నాట్య నిపుణురాలు పద్మశ్రీ అవార్డు గ్రహీత గురు గీతా మహలిక్ ముఖ్య అతిథిగా హాజరై ఆయా నిపుణులకు బహుమతి ప్రదానం చేయనున్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎస్. విజయ లక్ష్మి సారధ్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి.

ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ కిరణ్మయి బోనాల (కూచిపూడి-హైదరాబాద్), ఉమా మహేశ్వరి (భరతనాట్యం, కర్ణాటక), డాక్టర్ మోనీషా దేవి గోస్వామి( సత్రియా, అస్సాం), రూపా కిరణ్ (భరత నాట్యం-హాంగ్‌కాంగ్), అరుణా పరమేష్ బృందం కూచిపూడి నాట్యం, రేష్మి పథియాత్ (భరతనాట్యం, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్) , ఆదిత్యశ్రీ బందం (భరతనాట్యం, విశాఖపట్నం), సంతోషి విజయ్ బృందం (భరతనాట్యం, విశాఖ పట్నం) నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. గమ్య నగరం విశాఖకు చెందిన ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ దేదీప్య రాంభక్త కూచిపూడి నాట్య సాధన,స్త్రీ జీవనం అనే అంశంపై సోదాహరణ ప్రసంగం ఈ కార్యక్రమానికి తలమానికంగా తీర్చిదిద్దే పనిలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. క్యాప్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎస్. విజయ లక్ష్మి సారథ్యంలో వి. రోజా, ఎం. నాగ పావని, ఎం. రోజా, బి ప్రమీల, పి మాధవి కార్యనిర్వహణలో ముఖ్య భూమిక వహిస్తారు. ఉపాధ్యక్షులు బళ్ల శ్రీనివాస్, సమన్వయ కర్త ఎస్. ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని నిర్వాహకులు తెలిపారు.

# టౌన్ రైల్వే స్టేషన్ పై ప్రజలకు క్లారిటీ ఇవ్వండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ పై ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. శనివారం డివిజనల్ రైల్వే మేనేజర్ అనుపమ కుమార్ సత్పతిని బెలగాం రైల్వే స్టేషన్ లో జనసేన పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీస్ తదితరులు కలిసి ఇటీవల టౌన్ రైల్వే స్టేషన్ ఎత్తి వేసేందుకు సంబంధిత రైల్వే శాఖ చర్యలు చేపట్టిందన్న దానిపై చర్చించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు డి. ఆర్.ఎం. తో మాట్లాడుతూ పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ అనేది ప్రజల సెంటిమెంట్ అని దానిని ఎత్తివేయడం లేదంటూ ప్రజలకు చెప్పాలన్నారు. ఎందుకంటే పార్వతీపురం పట్టణ వ్యాపారులకు టౌన్ రైల్వే స్టేషన్ బతుకు ఆధారమన్నారు. అలాగే గుమ్మలక్ష్మీపురం, కురుపాం, పాలకొండ, వీరఘట్టం, జిఎంవలస, గరుగుబిల్లి, కొమరాడ తదితర మండలాలతో పాటు ఒడిస్సా లోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ రైల్వే స్టేషన్ ను వినియోగిస్తున్నార న్నారు. ఈ స్టేషన్ ని ఎత్తివేస్తే ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. అలాగే టౌన్ రైల్వే స్టేషన్ లో ఆదాయం కొరత గాని ప్రయాణికులు కొరత గాని ఏమీ లేదన్నారు. స్టేషన్ కు తగ్గట్టు రైల్వే శాఖకు ఆదాయం ఉందన్నారు. కాబట్టి ప్రజల సెంటిమెంట్ అయినటువంటి టౌన్ రైల్వే స్టేషన్ ఎత్తివేత తగదన్నారు. ఒకవేళ టౌన్ రైల్వే స్టేషన్ ఎత్తివేత ఆలోచన విరమించుకోవాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నామన్నారు. అలాగే టౌన్ రైల్వే స్టేషన్ లో అన్ని ట్రైన్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైల్వే డిఆర్ఎమ్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రైల్వే డిఆర్ఎం మాట్లాడుతూ టౌన్ రైల్వే స్టేషన్ ఎత్తివేయడం లేదని, బెలగాం రైల్వే స్టేషన్ ను అమృత్ భారత్ లో భాగంగా ఆధునికరణ చేపడతామన్నారు. ఒక్కో రైల్వే స్టేషన్లో కొన్ని ట్రైన్లు హాల్టింగ్ ఉంటాయని టౌన్ రైల్వే స్టేషన్ లో కూడా ఆయా ట్రైన్లు ఆగుతాయన్నారు.

# "న్యూస్ వన్" ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలో నూతన చిత్ర నిర్మాణం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "న్యూస్ వన్" ఎంటర్టైన్మెంట్స్ నూతన నటీ నటులు, సాంకేతిక వర్గంతో కలిసి లో బడ్జెట్ చిత్రం తీయ సంకల్పించామని 'న్యూస్ వన్' ఏపీ స్టేట్ ఇన్చార్జి సోమేశ్వరరావు తెలిపారు. శనివారం ఉదయం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విశాఖపట్నం కేంద్రంగా ఆంధ్ర, తెలంగాణా, కర్నాటక రాష్ట్రాల్లో 'న్యూస్ వన్' పత్రిక, ఛానల్ నిర్వహిస్తూ వస్తున్నామని, సంస్థ అభివృద్ధిలో భాగంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై చిత్ర రంగంలోకి అడుగు పెడుతున్నామని వెల్లడించారు. ప్రతిభ ఉండి అవకాశాలు లేక నిరుత్సాపడుతున్న కళాకారులకు ఇది ఒక గొప్ప అవకాశంగా భావించవచ్చునని తెలిపారు.24 ఫ్రేమ్సో అన్ని రంగాలకు నూతన వ్యక్తులకే ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇందుకోసం ప్రతిభ ఉన్న వారికి ఆడిషన్స్ను ఈనెల 11 నుంచి 19 వరకూ దొండపర్తి వద్ద గల 'న్యూస్ వన్' కార్యాలయంలో నిర్వహించనున్నామని తెలియజేశారు. ఈ నూతన చిత్రంలో నటించాలనే ఆశక్తి గల వారు 9346190796, 8985673325 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఏపీ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వై.అప్పారావు మాట్లాడుతూ సందేశాత్మతక చిత్రం నిర్మించాలనే తలంపు రావడం ఎంతో హర్షనీయమని తెలిపారు. ఈ చిత్రం

మంచి విజయం సాధించాలని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కోరుతోందన్నారు. మాసహాయ సహకారాలు ఎల్లప్పుడూ 'న్యూస్ వన్ యాజమాన్యానికి అందిస్తామని వెల్లడించారు. ఫిల్మ్ ఆర్టిస్టు రవితేజ మాట్లాడుతూ ప్రొడక్షన్ నెంబరు 1 పేరుతో మంచి సందేశాత్మక చిత్రం నిర్మించాలని నిర్ణయించుకోవడం సంతోషాని స్తోందన్నారు.ఈ చిత్రానికి డైరెక్టర్ అవినాష్ పూజారి మంచి అవగాహనా పరుడన్నారు. ఆయనలో ప్రతిభ పుష్కలంగా ఉందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆశక్తి గల వారు ఆడిషన్స్ పాల్గొని తమ ప్రతిభను నిరూపించు కోవాలని కోరారు.స్వరూప్, డైరెక్టర్ అవినాష్ పూజారీ మాట్లాడుతూ తన డైరెక్షన్లో 'నువ్వేనా' చిత్రం నిర్మాణంలో ఉందని, దానికి న్యూస్ వన్ మీడియా పార్టనర్ గా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పుడు "న్యూస్ వన్" ఎంటర్టైన్మెంట్స్ నిర్మించే చిత్రానికి కూడా తానే డైరెక్షన్ వహిస్తున్నాని వెల్లడించారు. సమావేశంలో లీగల్ ఎడ్వయిజర్ రాము,డైరెక్టర్ జయసింహా, డైరెక్టర్ నందకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ స్వరూప్(నాని) తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సి వై సి పి అభ్యర్థి సీతం రాజు సుధాకర్ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విద్యావంతులు, గ్రాడ్యుయేట్ స్ అందరు కలిసి వై సి పి అభ్యర్థి ని బలపరచాలని ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.వారి పర్యటనలో భాగముగా వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ పార్వతీపురం వాసవి విద్యాసంస్థల ఛైర్మన్ పి.మణి బాబుతో వంద మంది పైగా గ్రాడ్యుయేట్ ఓటర్ లు వున్నా ఉపాధ్యాయుల బృందమునకు నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిధి గ పాల్గొనడం జరిగింది .ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న శాసనమండలి ఎన్నికలలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యములో అమలు చేయబడిన అనేక సంక్షేమ పథకాలు ముఖ్యంగా విద్య మీద ప్రభుత్వం చేస్తున్న కృషి ని సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వము నుండి అందిస్తున్నటువంటి తోడ్పాటును ప్రచార కార్యక్రమాలలో సవివరముగా విద్యావంతులు మరియు గ్రాడ్యుయేట్ ఓటర్లకు వివరిస్తూ విద్యావంతులు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతం రాజు సుధాకర్ ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తో గెలిపించే విధముగా కృషి చేయాలని కోరడం జరిగింది, మొదటి ప్రాధాన్యత క్రింద క్రమం వోట్ 1 గా సీతంరాజు సుధాకర్ పేరు ఎదురుగా వేసి అదేవిధముగా గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికి కూడా అవగాహన కల్పిస్తూ అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా అందరూ కలిసి సహకరించాలని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలోకేతిరెడ్డిరాఘవరావుచుక్క లక్ష్మనాయుడు ,ప్రసాదరావు ,శ్రీనివాసరావు చప్ప అప్పలనాయుడు ఇతర విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేము : రాఘవేంద్రరావు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమైన సమస్యల పరిష్కారంలో, మిగతా దేశాలతో మన దేశాన్ని సమవుజ్జీగా నిలపడంలో, ప్రపంచ స్థాయిలో ఎన్నో సాధించాలనుకోవడంలో, సాధించడంలో శాస్త్ర, సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల కృషి వెలకట్టలేనివని డిఆర్‌డీవో మాజీ శాస్త్రవేత్త, ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ సైంటిస్ట్స్ అండ్ టెక్నాలజిస్ట్ సెంట్రా కౌన్సిల్ సభ్యులు పి.రాఘవేంద్రరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం కంటోన్మెంట్ గురజాడ విద్యాసంస్థలలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు సర్ సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. రామన్ కృషి ఫలితంగా డిఎన్ఎ వేర్వేరు నిర్మాణ దృశ్యాలను రామన్ వర్ణపట మూలంగా తెలుసుకుంటున్నామని , ప్లాస్టిక్ లో ఉన్న వివిధ రసాయనిక సమ్మేళనాన్ని సివి రామన్ విశదీకరించారని పేర్కొన్నారు. ప్రతినిత్యం అనేక విభాగాలలో రామన్ ఎఫెక్ట్ ఫలితాన్ని మనం ఇప్పటికీ ఉపయోగించుకుంటూ మన జీవన విధానాన్ని మెరుగుపరచుకుంటున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా ఏపి గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు గురుప్రసాద్, డాక్టర్ ఎం ఆర్ కృష్ణాజీ, గిరిజాప్రసన్నలు రాఘవేంద్రరావును ఘనంగా సత్కరించారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488